ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 24TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 351 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 24 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 351 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

- ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



➤ 2వ పేజిలో..

### కేంద్ర ఎన్నికల సంఘం
## కీలక నిర్ణయం

- డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం
- దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం




న్యూఢిల్లీ,మార్చి23 (అక్షరం న్యూస్) నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది.ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు

➤ మిగతా 2వ పేజిలో..

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం



- అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు
- హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,మార్చి23 (అక్షరం న్యూస్) బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా? లేదా?బియ్యం రవాణాలో

➤ మిగతా 2వ పేజిలో..



## ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

- యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు
- లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి23(అక్షరం న్యూస్) పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన

➤ మిగతా 2వ పేజిలో..



## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలె బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,మార్చి23 (అక్షరం న్యూస్) గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు

➤ మిగతా 2వ పేజిలో..

### హైదరాబాద్ అభివృద్ధికి
# అందరూ సహకరించాలి

- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్‌ఆర్ అవతలకు తరలింపు
- 24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మార్చి23 (అక్షరం న్యూస్) ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో

➤ మిగతా 2వ పేజిలో..

## ఓఆర్‌ఆర్‌పై డివైడర్‌ను ఢీకొన్న కారు

### దివంగత మాగంటి కూతుళ్లకు ప్రమాదం

హైదరాబాద్,మార్చి23 (అక్షరం న్యూస్) దివంగత బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూతుళ్ల ప్రయాణిస్తున్నవాహనం ప్రమాదానికి గురైంది. ఆదివారం రాత్రి మాగంటి కూతుళ్లు ప్రయాణిస్తున్న కారు

➤ మిగతా 2వ పేజిలో..

## మోదీ రాజీపడ్డారు, పార్లమెంటులో చర్చకు రావడం లేదు..




- వడోదరలో రాహుల్

వడోదర: పశ్చిమాసియాలో పరిస్థితిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా కూడా అమెరికా పేరును ప్రస్తావించ లేదని, నూటికి నూరు శాతం ఆయన

➤ మిగతా 2వ పేజిలో..

## ఒకరు కాదు, చాలా మందితో మాట్లాడాం..



### ఇరాన్ నేతలతో చర్చలపై ట్రంప్

వాషింగ్టన్: పశ్చిమాసియాలో యుద్ధాన్ని నిలిపివేసే విషయమై రెండ్రోజులుగా ఇరాన్‌తో చర్చలు జరుగుతు న్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం నాడు ప్రకటించడం, అలాంటిదేమీ లేదంటూ ఇరాన్ తోసిపుచ్చడంపై తాజాగా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఇరాన్ స్పందన

➤ మిగతా 2వ పేజిలో..

## కేంద్ర ఎన్నికల సంఘం

# కీలక నిర్ణయం

➢ మొదటి పేజి తరువాయి

రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎ÷–లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల పక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

- ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి23 విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పునబీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

➢ మొదటి పేజి తరువాయి

భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లల్లో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు.

మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.

జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బ్జడెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన స్జబెక్టుపై కాదని చెప్పారు. ఈ సందర్భంగా తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

➢ మొదటి పేజి తరువాయి

లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఊ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వు ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷–లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి

స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

➢ మొదటి పేజి తరువాయి

ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం.

విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే దిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

## ఓఆర్ఆర్‌పై డిసిఎంను ఢీకొన్న కారు

➢ మొదటి పేజి తరువాయి

ఓఆర్ఆర్‌పై గచ్చిబౌలి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వైపు వెళ్తుండగా డీసీఎం వాహనాన్నిఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కూతురు అక్షరకు తీవ్రగాయాలు కాగా.. చిన్నకూతురుతోపాటు మరో వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. దీంతో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద కూతురు అక్షర చికిత్స అనంతరం కోలుకుంటుందని, చిన్న కూతురు స్వల్ప గాయాలపాలైందని కుటుంబసభ్యులు తెలిపారు. తమ స్నేహితులను ఎయిర్‌పోర్టులో వదిలిపెట్టి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిఫ్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్ తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు. షిప్పింగ్ చార్జీలు, గోదాం ఛార్జీలు చార్జీలన్నీ ఫిలిఫ్పైన్స్ చూసుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజ కొంటున్నామని చెప్పారు. గత సర్కార్ కంటే ఎక్కువగా రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు. నేరుగా ఫిలిఫ్పైన్స్ మంత్రితోనే ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అగ్రి మెంట్ చేసుకుని బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు ఉత్తమ్. మీరు సిఫారసు చేసిన వ్యక్తులకు బియ్యం ఇవ్వకుంటే స్కాం జరిగినట్టేనా అని హరీశ్ ను ప్రశ్నించారు ఉత్తమ్.

## మోదీ రాజీపడ్డారు, పార్లమెంటులో చర్చకు రావడం లేదు..

➢ మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంట్రోల్‌లో ఉన్నారని విమర్శించారు. పార్లమెంటులో చర్చకు ప్రధాని రావడం లేదని, అందుకు ఆయన రాజీపడమే కారణమని అన్నారు. గుజరాత్‌లోని వడోదరలో సోమవారంనాడు జరిగిన 'ఆదివాసి అధికార్ సంవిధాన్ సమ్మేళన్'లో రాహుల్ పాల్గొన్నారు.'పార్లమెంటులో 25 నిమిషాలు ప్రధానమంత్రి మాట్లాడినట్టు విన్నాను. కానీ కచ్చితంగా ఒక మాట చెప్పగలను. ఆయన అన్నివిధాలా రాజీపడినందునే పార్లమెంటు చర్చల్లో పాల్గొనడం లేదు. 25 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో అమెరికాకు వ్యతిరేకంగా ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు. 100 శాతం ట్రంప్ కంట్రోల్‌లో ఆయన ఉన్నారు' అని రాహుల్ ఆరోపించారు. అమెరికాతో వాణిజ్య డీల్ పేరుతో భారత వ్యవసాయ రంగానికి తలుపులు బార్లా తెరిచారని, దీంతో దేశీయంగా రైతుల పతనం ఖాయమని అన్నారు. 'ఇక్కడ ఉన్నవారంతా చిన్న రైతులు. అమెరికాలో వేలాది ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. ఇక్కడ రైతులు చేతులతో పనిచేస్తే, అక్కడ మెషీన్లతో పనిచేస్తారు. అమెరికా ఉత్పత్తులు భారత్‌కు రావడం మొదలైతే మన రైతుల పని ముగిసినట్టే' అని విశ్లేషించారు.

గిరిజనులకు చెందిన భూములు, నీళ్లు, అడవులను బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. ఆదివాసీలు అంటే భారత్‌లో నివసించే వారని, భూములు, నీళ్లు, అడవులపై నిజమైన హక్కులు వారివేనని అన్నారు. నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ నేతలు ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా విగ్రహం ముందు చేతులు కట్టుకుని నిలబడతారని, నిజానికి బిర్సా ముండా జరిపిన పోరాట సిద్ధాంతాలు ఏవైతే ఉన్నాయో వాటిపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసీలను వనవాసీలుగా సంబోధిస్తూ వారి హక్కులను బీజేపీ కొల్లగొడుతోందని విమర్శించారు.

## ఒకరు కాదు, చాలా మందితో మాట్లాడాం..

➢ మొదటి పేజి తరువాయి

అనంతరం తాజాగా మరోసారి ట్రంప్ స్పందించారు. ఇరాన్‌లో ఒక నాయకుడు కాదు, చాలా మంది నేతలతో యూఎస్ మాట్లాడుతోందని ఆయన తెలిపారు. చర్చలకు చొరవ తీసుకున్నది కూడా తాను కాదని, రెండో వైపు నుంచే ప్రతిపాదన వచ్చిందని అన్నారు.'నేను వారిని పిలవలేదు. వారే మాట్లాడారు. ఒక డీల్ కుదుర్చుకోవాలని కోరుకుంటునట్టు చెప్పారు. అందుకు మేము కూడా సిద్ధంగానే ఉన్నామని చెప్పాం' అని మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. ఒక అగ్రనేతతో చర్చలు జరుగుతున్నాయని, అయితే ఆయన ఆదేశ సుప్రీం లీడర్‌తో మాత్రం కాదని అన్నారు. ఆయన(మొజ్తాబా) గురించి ఎవరికీ తెలియదని, ఆయన బతికున్నారో లేదో కూడా తమకు తెలియదని చెప్పారు. ఆయన చనిపోవాలని కూడా తాను కోరుకోవడం లేదని, అయితే ప్రస్తుతం ఆ జాబ్ ఎవరూ కోరుకోరని వ్యాఖ్యానించారు. ఇరాన్‌లోని ఫేజ్-1 నాయకత్వం, ఫేజ్-2, ఫేజ్-3లో కూడా చాలామందిని తాము మట్టుబెట్టామని, అయితే అందరూ గౌరవించే ఒక నాయకుడితో తాము చర్చలు జరినట్టు చెప్పారు. ఆయన ఎవరనేది మాత్రం వెల్లడించలేదు.

## బిజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 23:

రాష్ట్ర ప్రభుత్వ పని తీరును నిలదీసేందుకు బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో సోమవారం జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు మండల బిజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బిజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుక మార్, వల్లాల ఉపేందర్. ఆకుల రామచంద్రం, ద్యావర రాజు, నల్ల వాసుదేవ రెడ్డి, దైతల రంజిత్, దొరగొల్ల రవి, ముప్పిడి అనిల్. చెవ్వ రాజు, తోట మహేష్ తదితరులు ఉన్నారు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 23:

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన ధాన్యానికి గిట బాటు ధర కల్పించాలని కోరుతూ తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, గంగాపురం మహేందర్, పొదల నాగరాజు, గొలనుకొండ చక్రపాణి, కాసాని పుల్లయ్య, వెంకటయ్య. నామాల యాదగిరి, ఎల్లయ్య, నరేందర్, మల్లయ్య, శాగ రేణుక, స్వామి, నరేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ అభివృద్ధికి ఎన్టీపీసీ సహకారం అవసరం

- **చల్లపల్లి రోడ్డు వెడల్పు -- వీధి దీపాలు, డ్రైనేజీ పనులు చేయాలి: మేయర్ మహంకాళి స్వామి**



జ్యోతి నగర్, మార్చి 23 (అక్షరం న్యూస్):

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ అభివృద్ధికి ఎన్టీపీసీ సహకారం అందించాలని మేయర్ మహంకాళి స్వామి కోరారు. సోమవారం సాయంత్రం ఆయన అధికారులతో కలిసి ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను పిలిపించి ప్రాంత సమస్యలపై సమీక్ష నిర్వహించారు. చల్లపల్లి రోడ్డును విస్తరించడం, అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ అభివృద్ధి కోసం అవసరమైన స్థలం కేటాయించేందుకు గోడలను వెనక్కి జరిపి నిర్మాణం చేపట్టేలా ఎన్టీపీసీ సంస్థ సహకరించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్టీపీసీ సంస్థ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ మానవ వనరుల విభాగం ఏజీఎం విజయ్ కుమార్ సిద్దర్, కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగ అధికారులు, కార్పొరేటర్లు కొలను కవితా రెడ్డి, స్వప్న ప్రియ, వెంగళ బాబు, మెరుగు భూలక్ష్మి పాల్గొన్నారు .



## ప్రభావిత ప్రాంతాల కోసం ఎన్ టి పి సి ఎస్ ఆర్ నిధులు వెచ్చించి సహకరించాలి

- **రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రభావిత ప్రాంతాల సౌకర్యార్థం ఎన్ టి పి సి సంస్థ సి ఎస్ ఆర్ నిధులు వెచ్చించి ప్రజోపయోగ



కార్యక్రమాలు చేపట్టాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సోమవారం ఎన్ టి పి సి ,మునిసిపల్ అధికారులతో కలసి సంయుక్తంగా వివిధ ప్రాంతాలను సందర్శించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. శాలపల్లి రోడ్డు లో ఇరువైపులా వరద నీటి కాలువతో పాటు భూ గర్భ మురుగు నీటి కాలువ నిర్మించాలని అన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు , స్తంభాలు ఎన్ పి డి సి ఎల్ సంస్థ సమన్వయంతో సోలార్ ప్లాంట్ కాంపౌండ్ వాల్ లోపలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్







ఎఫ్ సి ఎల్ క్రాస్ రోడ్డు కార్నర్ వద్ద ఫ్రీ లెఫ్ట్ ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజా మరుగు దొడ్లు నిర్మించాలని అన్నారు. ఎల్లందు గెస్ట్ హౌస్ నుండి ఎం ఆర్ ఓ కార్యాలయం వరకు సర్వీస్ రోడ్డు ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు తొలగించి అందమైన ఉద్యానవనాలు తయారు చేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలను కవిత వెంకట్రెడ్డి. బొడిగ స్వప్న ప్రియ గౌడ్ వెంగళ బాబు మెరుగు భూలక్ష్మి తో పాటు నగర పాలక సంస్థ ఎస్ ఇ గురు వీర , ఇ ఇ . పి వి రామన్ , టి పి ఎస్ నవీన్ , ఎన్ టి పి సి హెచ్ ఆర్ అధికారులు సిక్దర్ , కార్తీక్ , యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు ఇందిరా నగర్ లో ట్రాన్స్ కో సంస్థ వేస్తున్న స్తంభాల పనులను పరిశీలించారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడిని ఖండించండి

- **ఆరుమూళ్ళ తిరుపతి, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాం మండల్, పెద్దంపేట్ గ్రామంలోని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆఫీస్ లో సోమవారం రాత్రి "ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్)" జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ల 95 వ వర్ధంతి సభ నిర్వహించారు, సభకు ముందు "పి వై యల్" జిల్లా అధ్యక్షుడు కాసిపేట ధర్మేందర్ భగత్ సింగ్ విగ్రహం మెడలో పూల దండ వేసి, ఎర్ర జెండా ఎగురవేయగా, అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం కాగడాలప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ...ఆనాడు అత్యంత చిన్న వయసులోనే రష్యా సోషలిస్ట్ విప్లవంతో ప్రభావితమై దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యంతో పాటు సమ సమాజ స్థాపన జరగాలని, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భగత్ సింగ్ తో పాటు అనేకమంది యువతీ యువకులు పాల్గొన్నారని, తెల్లదొరలు విధించిన కార్మిక వ్యతిరేక, ప్రజా అణచివేత చట్టాలను రద్దు చేయాలనే ఉద్దేశంతో భారత స్వాతంత్ర్య సమరాన్ని దేశవ్యాప్తంగా రగిలించడానికి భగత్ సింగ్ తన అనుచరులతో కలిసి 1929 ఫిబ్రవరి 8 న ఢిల్లీ పార్లమెంట్ లోని అసెంబ్లీ హాల్ లో పొగబాంబు వేసి బ్రిటిష్ పాలకుల గుండెల్లో ప్రకంపనలు సృష్టించాడని, పారిపోయే అవకాశం ఉన్న కూడా హాల్ లో కరపత్రాలు పంచుతూ.. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ అరెస్టై జైలు జీవితం గడిపాడని, అదే టైంలో మార్క్సిజాన్ని అధ్యాయనం చేసి, జైలులోనే సంపూర్ణ మార్క్సిస్టు గా మారాడని అన్నారు, బయిటి ప్రపంచానికి తెలియకుండా, బ్రిటీష్ ప్రభుత్వం 1931 ఫిబ్రవరి 23 న రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు కాకుండా లాహోర్ సెంట్రల్ జైల్లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను ఉరితీసి "సట్లేజీ" నది ప్రాంతాన కాల్చి బూడిద చేశారని, కాని భగత్ సింగ్





ఇప్పుడు దేశ ప్రజలందరి హృదయాల్లో గొప్ప జాతీయ విప్లవ కథానాయకునిగా కొనసాగుతున్నాడని తెలిపారు, భగత్ సింగ్ కన్న కలలు నెరవేరాలంటే, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడిని ఖండిస్తూ.. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా.. మరియు వంతపాడుతున్న మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలపై, అలాగే ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేసేంతవరకు పోరాడుతూనే ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో "పి.ఒ.డబ్ల్యూ" రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడిపుంజుల జ్యోతి, "ఎ.ఐ.కె.ఎం.ఎస్" రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, పి వై ఎల్, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, పి వో డబ్ల్యూ జిల్లా, మండల నాయకులు కొల్లూరి మల్లేష్, పైడిపెల్లి రమేష్, బండి అశోక్, సమ్మెట తిరుపతి, ఈదునూరి బాబు, దూలం సతీష్, నల్లతీగల రమేష్, పెండ్యాల జనార్ధన్, మాడుగుల రజిత, కె స్వప్న, అమృతమ్మ, ఎం మల్లీశ్వరి, ఎ శిరీష, యు ఉమ, వార్డు మెంబర్లు బొంతు ఆనంద్, మాలం తిరుపతి, ఆరుమూళ్ళ సృజన్, సి హెచ్ రాజెందర్, ఈ అంజీ, ఈ తిరుపతి, ఎస్ రాంచందర్, కె చంద్రయ్య, బి శ్రావణ్, అరుణోదయ రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న తదితరులు 70 మంది పాల్గొన్నారు

## రఘునాథపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు

- **483 మందికి ఉచిత వైద్య పరీక్షల**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 23:

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక-99లో భాగంగా సోమవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. క్యాంపులో జనగామ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి గైనకాలజిస్ట్, చిల్డ్రన్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్,





ఆప్తమాలజీ, డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్లు 483 మందికివివిధ రకాలైన ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, శస్త్ర చికిత్సలు అవసరమైన 116 మందిని వివిధ ఆస్పత్రులకు సిఫారసు చేశారు. కార్యక్రమంలో పీహెచ్ సి వైద్యాధికారి బి.స్రవంతి. డిప్యూటీ డిఎంహెచ్ ఓ లు సుదీర్, శ్రీహర్ష, ప్రోగ్రాం ఆఫీసర్ కమలహాసన్, సర్పంచ్ బొల్లం ఉమారాణి, సిహెచ్ ఓ రామ్ కిషన్, సూపర్వైజర్లు సులోచన. రజని, సుజన, విష్ణువర్దన్ రెడి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామిని కలిసిన ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన మహంకాళి స్వామి ని ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం రేవా సభ్యులు సోమవారం మేయర్ కార్యాలయంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల రామ్ కిషన్, ఉప అధ్యక్షులు మంగళంపల్లి రామ్ నారాయణ ఆధ్వర్యములో జరిగిన ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి రేవా చేపట్టబోయే ఎలాంటి సమాజ హిత కార్యక్రమాలకైన తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్టిపిసి రామగుండంలో ఉద్యోగం చేసి రిటైర్ అయిన ఉద్యోగులు ఇలా సంఘంగా ఏర్పడి సమాజ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. మాజీ ఉద్యోగుల సూచనలు సలహాలు ఈనాటి తరానికి ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ఎఫ్సీఐ ఎన్టిపిసి కేసోరాం సిమెంటు పరిశ్రమల్లో పనిచేసి ఈ ప్రాంత ఉత్పత్తులకు కారణమై సీనియర్ కార్మికులుగా ఈ ప్రాంతంలో ఉండడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవా సీనియర్ నాయకులు తిరుమల సురేందర్ , డి ఎన్ పోచయ్య, డి లాలయ్య , ఇ .వెంకటేశ్వర్లు, కొమ్ము గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అండగా యువ సర్పంచ్ అక్షయ వర్మ

- **వేలుబెల్లి క్రికెట్ జట్టుకు క్రీడా దుస్తుల పంపిణీ.. యువ సర్పంచ్ అక్షయ వర్మ ఉదారత!**




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మార్చి 24(అక్షరం న్యూస్ ) ఐ

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల పరిధిలోని వేలుబెల్లి గ్రామంలో క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో యువ సర్పంచ్ అక్షయ వర్మ ముందడుగు వేశారు. గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు క్రీడాకారులకు ఆయన సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం అందిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించగలరని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి మరియు క్రమశిక్షణకు తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. తమకు అండగా నిలిచి క్రీడా దుస్తులు పంపిణీ చేసినందుకు వేలుబెల్లి క్రికెట్ జట్టు సభ్యులు గ్రామ యువత సర్పంచ్ అక్షయ వర్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి (కీడా కారులు తదితరులు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- **ప్రమాదంకరమైన డ్రైనేజీ సమస్య కు పరిష్కారం**
- **సర్పంచ్ బైతి దుర్గమ్మ -నవీన్**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -23(అక్షరం న్యూస్ )

గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెర్లు మద్ది గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ -నవీన్ తెలిపారు. గ్రామం లో బాధవేణి నారాయణ ఇంటి వద్ద ఉన్న డ్రైనేజీ సమస్య గత 10 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ మార్గంలో వెళ్లే ట్రాక్టర్లు పలుమార్లు బోల్తా పడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ సమస్యను గ్రామ ప్రజలు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బైతి దుర్గమ్మ, పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీ నివాసులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్, పాలకవర్గానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడ్డెర సంఘ భావననిర్మాణానికి భూమి పూజ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -23(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో నీ వడ్డెర కాలనీలో వడ్డెర సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మాచిట్టి లచ్చయ్య పంచాయతీ పాలక వర్గం స్థానిక నాయకుల తో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. భవన నిర్మాణం కోసం సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గాడి చర్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ తడెపు జ్యోతి ఎల్లం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమ్మెట రాజమల్లు పాలకవర్గం వడ్డర సంఘం రాములు తదితరులు పాల్గొన్నారు

## కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బి పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-23 అక్షరం న్యూస్;

కూనరం రైల్వే ఓవర్ బ్రిడ్జి పెండింగ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనుల కోసం సంబంధిత షాపు లను త్వరగా ఖాళీ చేసేలా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఆర్.ఓ.బి పూర్తయ్యే లోపు అప్రోచ్ రోడ్డున కూడా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్ద పల్లి ఆర్డిఓ బి.గంగయ్య, ఈఈ ఆర్ డబీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లకు ఘన నివాళి




పెద్దపల్లి టౌన్ మార్చి 23 అక్షరం న్యూస్;

షాహీద్ దివస్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల చిత్ర పటానికి విద్యార్థి, యువజన ఏ ఐ ఎస్ ఎఫ్ , ఏ ఐ వై ఎఫ్, ప్రజా సంఘాల ప్రతినిధులు నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ మాట్లాడుతు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల జీవితాలు దేశ యువతకు ఆదర్శనీయమని వారి ద్వారా నేటి స్ఫూర్తి పొంది అన్యాయం పై పోరాటలు కొన సాగించాలని ఈ దేశం లో వున్నా పెట్టుబడి దోపిడీకి వ్యతిరేకంగా నేటి యువత పోరాడాలని అన్నారు వారి పోరాట స్ఫూర్తి ని భవిష్యత్ లో కొనసాగిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయి ఆజాద్ నాయకులు అభిరామ్, సురేష్, ప్రణీత్, శివకుమార్ ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మానస్ కుమార్ నాయకులు కళ్లెపెల్లి నవీన్,బొంకురి సురేందర్ సన్నీ విరసం నాయకులు బాలసాని రాజయ్య,రచయిత మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో త్వరలో క్యాత్ ల్యాబ్ ప్రారంభం



జ్యోతినగర్ ఎన్టిపిసి మార్చి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రామగుండంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న క్యాత్ ల్యాబ్ పనుల పురోగతిపై సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని సింగరేణి ప్రధాన ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారి డా. కిరణ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్యాత్ ల్యాబ్ ఏర్పాటుకు సంబంధించిన మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి, అత్యంత త్వరలో సేవలు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డా. కిరణ్ రాజ్ కుమార్ సంబంధిత అధికారులకు, వెండర్లకు సూచించారు. ఈ సదుపాయం ప్రారంభమైతే గుండె సంబంధిత వైద్య సేవలు స్థానిక ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైద్యులు డా. బాలకోటయ్య, డా. అంబికా, డా. రాజేశ్వర్ రావు, డా. రమేష్ పాల్గొన్నారు. అలాగే రెనే ఆసుపత్రి చైర్మన్ డా. బంగారి స్వామి మరియు రెనే ఆసుపత్రి వైద్య బృందం సభ్యులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

## ముస్తాబాద్ బీసీ సాధికారిక సంఘము అధ్యక్షుడిగా దేవయ్య



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -23(అక్షరం న్యూస్ )

బీసీ సాధికారిక సంఘము ముస్తాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుద్దాల దేవయ్య ను బీసీ సాధికారీత సంఘము రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేందర్ బీసీ సంఘము స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ లు బీసీ సాధికారీత సంఘము ముస్తాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిప్పలపల్లి గ్రామానికి చెందిన సుద్దాల దేవయ్య నియమించారు ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ మండలం లో అన్ని బీసీ కులాలను ఏకం చేస్తూ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీలు నెరవేర్చదాకా పోరాటం చేస్తామన్నారు కామారెడ్డి లో ఇచ్చిన హామీ బీసీ 42శాతం రిజర్వేషన్ కోసం బీసీ సబ్ ప్లాన్ నిధులు అలాగే బీసీ కులాలకు జరుగుతున్న అన్యాయం పైనా అధ్యక్షులు గా ఉద్యమిస్తామన్నారు ముస్తాబాద్ మండల వ్యాప్తంగా బీసీ సాధికారిక సంఘము బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. తన నియమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## మేయర్ మహంకాళి స్వామిని కలిసిన సింగరేణి వైద్యాధికారుల బృందం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి వైద్యాధికారుల బృందం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ని కలిసి అభినందనలు తెలిపింది. సోమవారం సింగరేణి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బాల కోటయ్య, చీఫ్ మెడికల్ ఆఫీసర్, కిరణ్ కుమార్, రెనే హాస్పిటల్ అధినేత బంగారి స్వామి తదితరులు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి విచ్చేసి మేయర్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షాలు తెలిపారు. మేయర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం
- సకాలంలో రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలి
- రబీ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల తో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 23 అక్షరం న్యూస్;
రబీ సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో రివ్యూ నిర్వహించారు.ఈ సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రబీ సీజన్ లో పెద్దపెల్లి జిల్లా నందు లక్షా 77 వేల ఎకరాలలో వరి పంట సాగు జరుగుతుందని,వీటిలో 12 వేల ఎకరాలలో సన్న రకం ధాన్యం రైతులు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని, ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించి మే నెలాఖరు నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం రవాణా నిమిత్తం అవసరమైన మేర వాహనాలు సిద్ధం చేయాలని, తేమ శాతం వచ్చిన తరువాత 24 గంటల వ్యవధిలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో 20 వేల మెట్రిక్ టన్నుల కంటే అధిక ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సెంటర్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. తేమ శాతం యంత్రాలు, ప్యాడీ క్లీనర్, వెయింగ్ యంత్రాలు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని , యంత్రాలలో ఉన్న మరమ్మత్తులను వెంటనే సరి చేయాలని అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోసం 1.1 కోట్ల గన్ని సంచులు అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.మిల్లర్ల నుంచి 30 లక్షల గన్ని సంచులు సేకరణ చేయాలని అన్నారు. రాష్ట్రం నుంచి కొత్త గన్ని సంచుల స్టాక్ సకాలంలో జిల్లాకు చేరుకునేలా సమన్వయం చేసుకోవాలని అన్నారు. గన్ని సంచుల ఇబ్బంది జిల్లాలో రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మన దగ్గర లక్ష మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం స్టోర్ చేసుకునేందుకు స్పేస్ ఉందని, మరో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం స్టోర్ చేసుకునేందుకు స్పేస్ గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, ఎటువంటి ఒత్తిడులకు గురి కావద్దని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకు గ్యారంటీ అందిస్తే సంబంధిత మిల్లులకు ముందస్తుగా ధాన్యం కేటాయింపు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 23, అక్షరం న్యూస్:
ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం (మార్చి 24) పెద్దపల్లి పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు జిల్లా ఆసుపత్రి నుంచి అమరచంద్ ఫంక్షన్ హాల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడుతుందని, అనంతరం అదే ఫంక్షన్ హాల్‌లో అవగాహన సమావేశం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి (టి.బి) మైకోబాక్టీరియం అనే సూక్ష్మక్రిమి వల్ల వచ్చే అంటువ్యాధి అని తెలిపారు. టి.బి వ్యాధిగ్రస్తుడు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు లేదా మాట్లాడినప్పుడు తుంపర్ల ద్వారా సమీపంలో ఉన్నవారికి వ్యాపించే ప్రమాదం ఉందన్నారు.రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పడటం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు



చేయించుకోవాలని సూచించారు. తెమడ పరీక్షలు, ఛాతి ఎక్స్-రే ద్వారా టి.బి వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు.టి.బి వ్యాధి సాధారణ టి.బి, ముదిరిన టి.బి అని రెండు రకాలుగా ఉంటుందని చెప్పారు. మొదటిసారి టి.బి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు చికిత్స అందిస్తారని, అందులో మొదటి రెండు నెలలు నాలుగు రకాల మందులు, తరువాత నాలుగు నెలలు మూడు రకాల మందులు ఇవ్వబడతాయని వివరించారు.గతంలో చికిత్స పూర్తిగా తీసుకోని వారిలో క్రిమి మందులకు ప్రతిరోధకంగా మారి ముదిరిన టి.బి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటి వారికి ఒకటి నుండి రెండు సంవత్సరాల పాటు ఎనిమిది రకాల శక్తివంతమైన మందులతో చికిత్స అందించాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లాలో నిర్వహించిన నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమం (2025 డిసెంబర్ 7 నుండి 2026 మార్చి 17 వరకు)లో భాగంగా 1,64,790 మంది హైరిస్క్ జనాభాను లక్ష్యంగా తీసుకున్నామని చెప్పారు. అందులో 1,52,741 మందికి పరీక్షలు నిర్వహించగా, 22,364 తెమడ పరీక్షలు, 1,52,741 ఎక్స్-రే పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 1,421 టి.బి కేసులు నిర్ధారణ అయినట్లు వెల్లడించారు.క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకొని వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు.

# గొల్ల కాపరుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ ఎదుట గొంగడి ధర్నా.

పెద్దపల్లి టౌన్ మార్చి 23 అక్షరం న్యూస్
గొల్ల కాపరుల సమస్యలు పరిష్కరించాలని గొల్ల కాపరులు సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట సోమవారం గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినూత్న నిరసన గొంగడి ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి గొర్రెల కాపరులు తమ సంప్రదాయ దస్త్రమైన గొంగడి ధరించి కలెక్టరేట్ వద్దకు చేరుకొని ఆందోళనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మార్కెట్ స్థలాల పరిరక్షణ, గొర్రెల పెంపకానికి సంబంధించిన సబ్సిడీలు, పశు వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు అధ్యక్షతన జరిగిన గొంగడి ధర్నాకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో గొర్రె కాపరులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్కెట్ యార్డుల అభివృద్ధి, పశు వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని గొర్రెలు--మేకల మార్కెట్ యార్డ్ స్థలాలకు వెంటనే సరిహద్దు రాళ్లు వేయాలని, మార్కెట్ యార్డులకు నీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముత్తారం, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఎలిగేడు,



ధర్మారం మండలాలకు సంబంధించిన గొర్రెలు--మేకల మార్కెట్ యార్డ్ స్థలాల కేటాయింపులపై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులను అందించాలని కోరారు. కుందనపల్లి గ్రామంలోని జిల్లా గొర్రెలు--మేకల మార్కెట్ యార్డ్ స్థలంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి ఫెన్సింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మార్కెట్ యార్డ్ నిధుల్లో మిగిలి ఉన్న రూ.4.50 లక్షలతో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, ర్యాంపుల నిర్మాణం వంటి పనులు చేపట్టాలని, గొర్రెల కాపరులకు సంబంధించిన ఎన్ ఎల్ ఎం పథకం సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో పశు వైద్య సేవలను విస్తరించేందుకు కొత్త సబ్ సెంటర్లను ఏర్పాటు చేసి, పశు వైద్యులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు కళాకారుడు నర్ర సతీష్ బృందంతో కలెక్టర్ ను వేడుకొంటూ తన గానామృతంతో గొంగడి పరిచి పబ్బతి పట్టి ప్రాధేయపడుతూ మా మార్కెట్లను మాకు ఇస్తూ మా ఉపాధిని కాపాడండి అని రోధిస్తూ ఆలపించారు. పబ్బతి పట్టి అడిగిన సమస్యలు నెల రోజులలో పరిష్కరించని పక్షంలో గొర్రెలతో కలెక్టర్ ముందే ధర్నా చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, నాయకులు దాడి చంద్రమౌళి యాదవ్, వేల్పుల రామ్మూర్తి యాదవ్, తాత సదానందం, తమ్మినవేణి కొమరయ్య, అట్ల లక్ష్మయ్య, నూనేటి సంపత్ యాదవ్, ఆవుల లత, రాములు యాదవ్, ఎలుక కొమురయ్య యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, సింగారపు రవికుమార్ యాదవ్, సనేంద్ర కొమురయ్య యాదవ్, పర్స సమయ్య యాదవ్, అట్ల సాగర్, ఆవుల సంతు, కొమ్మ ఐలయ్య, మల్లెత్తుల కనకయ్య, గోపు చంద్రయ్య, నాగరాజు, మంద స్వామి, పోల్రాజ్, నక్క కొమురయ్య, గొల్ల కురుమలు, గొర్రె కాపరులు పాల్గొన్నారు

## భవిష్యత్తు ప్రణాళిక, సంస్థ నిర్మాణం పై సుదీర్ఘ చర్చ... తమిళనాడులో అయ్యప్ప ధర్మ ప్రచార సభ సెమినార్

- జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ సభ్యులకు దిశా నిర్దేశం




జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఎలక్షన్స్ ఆఫీషియల్స్ సెమినార్ ఆదివారం తమిళ్ నాడు రాష్ట్రం తిరుప్పూర్ లో జరిగింది. ఈకార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మరియు ముఖ్యవక్త గా ఏ బి ఏ పి జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సభ్యులు అందరు అయ్యప్ప సేవను అంకితబావం తో చేయాలి అని, ఏబీఏపీని మరింత పటిష్టంగా నిర్మించాలని మరియు వివిధ రాష్ట్రాలలో పారదర్శకంగా ఎలక్షన్స్ జరిపి జిల్లా కమిటీలను ఎన్నుకోవాలని సభ్యులకు బాధ్యతలు అప్పచెప్పారు మరియు అయ్యప్ప సేవలో భాగంగా శబరిమలలో కొనసాగుతున్న అన్నదాన మందిరంలోని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విస్తృత పరచాలి అని కోరారు. పురాతన దేవాలయాల సశీరక్షణకు ఏ బి ఏ పి ప్రణాళిక సిద్ధం చేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారతి అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ కార్యదర్శి హరి ప్రసాద్, కోశాధికారి వంశీ కృష్ణ, పి ఆర్ ఓ రాయబారపు రవిరాజు , తెలుగు రాష్ట్రాల కన్వీనర్ రాచర్ల రమేష్, గంగాధర్ గురుస్వామి, ట్రస్ట్ కార్యదర్శి ఆర్ వెంకటేశన్, ఎల్ ఆర్ రాజు, తెలంగాణ కార్యదర్శి దూశెట్టి భాస్కర్, పి ఆర్ ఓ జనగామ తిరుపతి, జోనల్ కార్యదర్శి కంకటి సాగర్ గౌడ్, జాప మల్లేష్,ఇస్లావత్ నగేష్, సంతోష్ కుమార్, రామ స్వామి తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళ్ నాడు, కేరళ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాసన సభ స్పీకర్‌ను కలిసిన ప్రభుత్వ విప్



పెద్దపల్లి టౌన్ మార్చి 23 అక్షరం న్యూస్
తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియామకమైన సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సోమవారం అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావుకు శుభాకాంక్షలు తెలిపారు

## నరేగా అభివృద్ధి పనులు మార్చి 28 నాటికి పూర్తి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నరేగా సిసి రోడ్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-23 అక్షరం న్యూస్;
నరేగా ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు మార్చి 28 నాటికి పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నరేగా ద్వారా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి నరేగా క్రింద 25.77 కోట్ల రూపాయలతో చేపట్టిన 398 సిసి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులను మార్చి 28 నాటికి పూర్తి చేసి నెలాఖరు లోపు 14 కోట్ల బిల్లుల చెల్లింపు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య, డీఈ, ఏఈ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సిసిఎంఎస్ ను సంబంధిత శాఖ అధికారులు వినియోగించాలి
- ప్రభుత్వ కార్యాలయాల్లో పనికి రాని పాత సామాగ్రి తొలగించాలి
- పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రిపోర్ట్ అందించాలి
- క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం సి.హెచ్.సి ప్రారంభానికి చర్యలు
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 23 అక్షరం న్యూస్;

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాఫ్ కదలికల పై జిల్లా అధికారులు పక్కా నిఘా ఉంచాలని , కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావాలని, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన పక్షంలో దానికి సంబంధించిన వివరాలతో కూడిన రికార్డు మెయింటెన్ చేయాలని అన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం ఆశించిన పురోగతి సాధించ లేదని అన్నారు. ప్రతి కార్యాలయం సంబంధించి పెండింగ్ ఫైల్స్ డిస్పోజల్, వివరాలతో కూడిన రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో పాత కంప్యూటర్, సామాగ్రి పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.కోర్టు కేసుల మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన సి.సి.ఎం.ఎస్. సిస్టం ను అధికారులు వినియోగించాలని, సి.సి.ఎం.ఎస్ లో ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులను నమోదు చేయడంతో పాటు, సంబంధిత కేసులలో జరిగే పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని అన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ ఫీల్డ్ లెవెల్ ఇన్స్ పెక్షన్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గా నియమితులయ్యారని, ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ ఎమ్మెల్యేల కంటే ప్రభుత్వ విప్ ముందు ఉంటారని, అభివృద్ధి పనులకు సంబంధించి శిలా ఫలకాలు ఏర్పాటు చేసే సమయంలో ఒకసారి రెవెన్యూ అధికారులతో ప్రోటోకాల్ ఫైనల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారికి సూచించారు. త్రాగునీటి సరఫరా మెరుగ్గా అందించేందుకు గ్రామాల్లో ఉన్న నీటి సరఫరా పథకాలు మరమ్మత్తు ప్రాధాన్యత ప్రకారం చేపట్టాలని అన్నారు. గ్రామాలలో చేపడుతున్న త్రాగునీటి సరఫరా పనులకు సంబంధించి ప్రచారం సరిగ్గా ఉండాలని, ఓ.హెచ్.ఎస్.ఆర్ నిర్మాణం చేపడితే స్థానిక ఎమ్మెల్యే లేదా ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి శంకుస్థాపన చేయాలని అన్నారు.263 గ్రామ పంచాయతీలకు శాస్త్ర వేత్తలతో కూడిన 10 బృందాలు పర్యటించి పంట మార్పిడి విధానం, ఆధునిక సాగు పద్ధతులు, యూరియా వాడకం తగ్గింపు వంటి పలు అంశాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా మార్చి నెలాఖరు నాటికి గురుకుల విద్యార్థులు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య నిపుణులతో క్యాంప్ ఏర్పాటు చేసే సమయంలో ముందస్తుగానే ప్రచారం నిర్వహించే ప్రజలు ఆ క్యాంపు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్యశాఖ పరిధిలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా రామగుండం క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ పరిధిలో రైతులకు ఆఖరి తడి నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా చూడాలని అన్నారు.విద్యాశాఖ పరిధిలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో నిర్వహించే 99 రోజుల కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వివిధ పథకాల లబ్ధి వివరాలు గ్రామ సభ్యులలో చర్చ జరగాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర ప్రాంతంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ముగ్గు పోసే పనులు కూడా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

- జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద
- పదవ తరగతి ఆంగ్ల పరీక్షకు (99.9%) మంది విద్యార్థులు హాజరు



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-23 అక్షరం న్యూస్;

జిల్లాలో పదవ తరగతి మూడో రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదో తరగతి ఆంగ్ల భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7484) మంది హాజరు కావాల్సి ఉండగా, (7478) మంది హాజరు కాగా,(6) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 23 అక్షరం న్యూస్;

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన ఏ. శ్యామల సర్వే నెంబర్ 12/ఆ/2, 47ఆ/5 లో తన భర్తకు భూమి ఉండేదని, తన భర్త మరణించినందున ఆ భూమి తన పేరు మీద విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి, తహసిల్దార్ ఎలిగేడు కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం పెద్ద కలువల గ్రామానికి చెందిన నారసాని వెంకటేష్ గ్రామంలో తనకు మీసేవ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత రెవెన్యూ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారుఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన తిరుపతి తమ గ్రామంలో అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశారని, ప్రభుత్వ ఉద్యోగులు 8 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నవారికి రేషన్ కార్డు రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## డిగ్రీ కళాశాల ప్రవేశాల కోసం అధ్యాపకుల ఇంటింటి ప్రచారం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ మార్చ్ 23/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని డిగ్రీకళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచే లక్ష్యంతోకళాశాలఅధ్యాపకబృందం ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిం చిందిఇందులో భాగంగా సోమవారం బాలా జీ నగర్ తండా కొక్కొండ గ్రామాలలో పర్య టించివిద్యార్థులకుతల్లిదండ్రులకు కళాశా లలో ఉన్నగ్రూపుల వివరాలతోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉపకారవేతన అవ కాశాల గురించి వివరించారు ఈ నెల 23 నుండి 28 వరకు ఈ కార్యక్రమాన్ని కొనసా గిస్తామని ఈ ప్రచారం ద్వారా కళాశాలలో చేరే విద్యార్థులసంఖ్యనుపెంచాలని లక్ష్యం గా పెట్టుకున్నామని కళాశాల ప్రిన్సిపల్ డా క్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు ఈ కార్యక్ర మంలోఅధ్యాపకులుగంగారెడ్డి డాక్టర్ సిద్దు రాజు కృష్ణప్రసాద్ దశరథంమహమూద్ త దితరులు ఆయాగ్రామాల విద్యార్థులు వి ద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్23/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని శివాపూర్ గ్రామంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్నినిర్వహించారు ఆరోగ్యకార్య కర్త స్వరూప గ్రామస్తులకు వైద్యపరీక్షలు ని ర్వహించిఅవసరమైనమందులను అందజే శారు ఈ సందర్భంగా ఆమెగ్రామస్తులకు వే సవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహా లుసూచనలుఅందజేశారుఈ కార్యక్రమం లో గ్రామసర్పంచ్ నాగరాజు గ్రామస్తులు త దితరులు ఉన్నారు.

## సేవ నిరతిని చాటుకోవడమే లక్ష్యంగా పనిచేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) , మార్చి 23:

సామాన్యులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సేవ నిరతిని చాటుకోవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అడ్వంటా సీడ్స్ కంపెనీ గ్లోబల్ ఎస్వీఎల్ డైరెక్టర్ చెరుకు రమేష్ అన్నారు. మండలంలోని భాంజీపేట గ్రామానికి చెందిన చెరుకు రమేష్ గ్రామ శివారులో అడ్వంటా సీడ్స్ కంపెనీని ఏర్పాటు చేసి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించారు. గ్రామ పంచాయతీ పరిధిలో నివాసము టున్న సంచార సంతతికి చెందిన వారికి అడ్వంటా సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.50 లక్షల వ్యయంతో 30 మరుగు దొడ్ల నిర్మాణానికి, అందరికి తాగు నీటి కనెక్షన్ కల్పించడానికి, విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ బ్యాగులు అందించడానికి ప్రణాళిక చేపట్టారు. ప్రణాళికలో భాగంగా రూ.1.10 లక్షల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్ను సోమవారం రమేష్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన పిట్టలగూడెం వాసులకు సొంత ఖర్చులతో మౌళిల సదుపాయ లు కల్పించడానికి పూనుకున్నామని, మిగతా నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమ మంలో అడ్వంటా కంపెనీ సిఇవో భూపెన్ విడుబే, సిహెచ్ఎర్ ఓ జివి రాధాకృష్ణ, ప్రశాంత్ బెల్లంవర్, సర్పంచ్ గైని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 23:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల తరగతి గదులతో పాటు పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ఇన్విజిలేటర్స్ తో పాటు పోలీసులు వ్యవహరించాలని సూచించారు.

## అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 23 అక్షరం న్యూస్;

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది సమయపాలన పాటించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లికార్యాలయాల్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరల నియంత్రణ మన అందరి బాధ్యత

- సర్పంచ్ ల తో సమావేశం
- ఎస్ ఐ గణేష్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -23(అక్షరం న్యూస్ )

నేరాల నియంత్రణ లో మన అందరి బాధ్యత అని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ అన్నారు. సోమవారం ముస్తాబాద్ మండలం లోని అన్ని గ్రామాల సర్పంచ్ లతో సమావేశం ఏర్పాటు చేశారు సీసీ కెమెరాల ఏర్పాటు, కుల నిర్మూలన, వేసవిలో దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వారి తో చర్చించారు గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు సీసీ కెమెరాలు ఉంటే అనుకోకుండా ఏమైనా జరిగినట్లయితే వాటిని ఏర్పాటు చేయడానికి ఈ సీసీ






కెమెరాలు ఎంతగానో ఉవయోగవడతాయని అన్నారు. అంతేకాకుండా దొంగతనాలు మరియు ఆక్రమ వ్యాపారాలు అలా చేసి వెళితే మెయిన్ రోడ్డుపై ఫిట్ చేసిన సీసీ కెమెరాలలో బంధించబడి ఉంటుందని, దాన్ని చూసినట్లయితే ఎవరు ఈ రహదారిపై వెళ్లిన పట్టుబడతారని అన్నారు. ఒక సీసీ కెమెరా ఒక పదిమందితో సమానం అన్నారుమీ గ్రామాలలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100 కు గాని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారురాజ్యాంగం ప్రకారం కుల వివక్ష చట్టరీత్యా నేరమని, అందరూ సమానమని . కులాల పేరిట జరిగే దాడులు, వివక్షపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశం లో అన్ని గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.


# ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణి లో పిర్యాదు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -23(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం, పోతుగల్ గ్రామంలో ఏలాంటి అనుమతులు/ వసతులు లేని వ్యవసాయ భూమిలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నా మరియు మానేరు కాలువ (డీ17)ను పూడ్చి బట్టీలకు దారిచేసుకున్న యజమాని మీద చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు .కాంగ్రెస్ ఎన్ ఆర్ ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట దర్మేందర్తెలిపారు ఇటుక బట్టీలలో కార్మికుల కోసం సురక్షితమైన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు (మహిళలకు ప్రత్యేకంగా), నివాస గృహాలు, పిల్లల కోసం విద్యా సౌకర్యాలు వంటి మౌలిక వసతులు ఉండాలని . అలాగే, బట్టీల వద్ద ప్రథమ చికిత్స కిట్లు, కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు రక్షణ పరికరాలను యజమానులు తప్పనిసరిగా కల్పించాలి కానీ ఇవేవి కల్పించకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటు న్నారని తెలిపినట్లు తెలిపారుపచ్చని పొలాల్లో ఇటుకబట్టీల వ్యాపారం భూ పరిరక్షణ చట్టం ప్రకారం వ్యవసాయానికి పనికి రాని భూముల్లోనే ఇటుక బట్టీలు నిర్వహించాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా పచ్చని పంట భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసారని తా లి ఎా ం ు ఈ వ ు ద్ య కా ల ం లో ఇటుకబట్టిలో పని చేస్తున్న కార్మికున్ని సరియైన డ్రైవింగ్ శిక్షణ లేని వ్యక్తిని బలవంతంగా ఇటుకల డెలివరీకి పంపించగ, యజమాని కొడుతాడేమో అనే భయంతో ఇటుకల డెలివారికి వెళ్ళిన ట్రాక్టర్ తో సహ బోల్తా పడి ప్రాణాలు కోల్పోయాడు. బ్రతుకుదెరువుకు వలస వస్తే ప్రాణాలు పోతున్నాయి అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని . ఈ ఘటనతో ఇటుక బట్టి యజమాని స్థానిక అధికారులను మరి కొంత మందితో కలిసి ఇట్టి విషయం కప్పి పుచ్చరన్నారు అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను తొలగించి, యాజమనిపై తగు చర్య తీసుకోవాలని, వలస కార్మికులకు న్యాయం చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు



## భారతీయుల్లో తీవ్రతరం అవుతున్న కిడ్నీ వ్యాధులు.. కారణాలు ఇవే..



ప్రపంచవ్యాప్తంగా మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధులతో బాధపడే వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. మన దేశంలో సుమారు 115 నుంచి 138 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా. చైనా తర్వాత అత్యధిక కేసులు భారత్‌లోనే నమోదవుతున్నాయి. జప్త్రతీశీఅఱఛ ఖఱఎఅవఎ ణఱంమ్ఱంవ (జఖణ) గా పిలిచే ఈ వ్యాధిలో మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు, ద్రవాలను సరిగా ఫిల్టర్ చేయలేవు. అలాగే ఈ వ్యాధికి ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవు. రక్త పరీక్షలు, మూత్ర పరీక్షల ద్వారానే దీనిని గుర్తించగలం. అయితే ప్రారంభంలో గుర్తించకపోతే చివరకు డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మూత్రపిండాల వ్యాధులకు ప్రధాన కారణాలు అధిక రక్తపోటు, అధిక రక్త చక్కెర స్థాయిలే. అయితే వైద్య నిపుణులు చెబుతున్న మరో ముఖ్య కారణం సెల్ఫ్ మెడికేషన్ (స్వయంగా మందులు వాడటం). భారతదేశంలో ఆరోగ్యంపై నిర్లక్ష్య ధోరణి ఎక్కువగా ఉందని, చాలామంది తమ ఆరోగ్యంపై సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల స్వయంగా మందులు వాడే అలవాటు పెరిగిందని వైద్యులు పేర్కొంటున్నారు.

### సెల్ఫ్ మెడికేషన్ అంటే..

సెల్ఫ్ మెడికేషన్ అంటే, వైద్యుడి సలహా లేకుండా తాము అనుమానించిన లక్షణాల ఆధారంగా మందులు వాడటం. ఇది కొన్నిసార్లు తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చినా, దీని వల్ల ఔషధాలకు ప్రతిరోధం, దుష్ప్రభావాలు, మందుల పరస్పర ప్రతిక్రియలు, తీవ్రమైన పరిస్థితుల్లో ప్రాణాపాయం కూడా కలగొచ్చు. భారత్‌లో ఈ అలవాటు 8.3 శాతం నుంచి 92 శాతం వరకు ఉన్నట్లు అంచనా. సెల్ఫ్ మెడికేషన్ పెరగడానికి కొన్ని ముఖ్య కారణాలు కూడా ఉన్నాయి. మొదటిగా, నియంత్రణ నిబంధనలను సరైన విధంగా అమలు చేయకపోవడం, అవినీతి వంటి అంశాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి. తప్పుడు ప్రచారాలు, అబద్ధపు శాస్త్రీయ వాదనలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. రెండవది, దేశంలో సమగ్ర ఆరోగ్య బీమా లేకపోవడం వల్ల చాలామంది వైద్యులను సంప్రదించకుండా ఖర్చు తగ్గించుకోవడానికి స్వయంగా మందులు వాడుతున్నారు. మూడవది, ఓవర్-ది-కౌంటర్ మందులు సులభంగా లభించడం వల్ల ఎవరైనా సులభంగా మందులు కొనుగోలు చేసి వాడుతున్నారు. ఈ సందర్భాల్లో ఫార్మసీ వారు లేదా పరిచయస్తులే సలహా ఇస్తుంటారు.

## సర్పంచ్ పై ప్రజా వాణిలోపంచాయతీ పాలక వర్గం పిర్యాదు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ముస్తాబాద్ /మార్చి -23(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ సర్పంచ్ వ్యవహరిస్తున్న తిరు పై గ్రామ పంచాయతీ పాలక వర్గం ఐనా ఉపసర్పంచ్ కోలా కృష్ణ 11 మంది వార్డు సభ్యులు సిరిసిల్ల లలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కులిఖితపూర్వాకంగా పిర్యాదు చేశారు .పెద్దిగారి యాదమ్మ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం నుండి మొదలుకొని అన్ని కార్యక్రమాలలో గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన భర్త పెద్దిగారి శ్రీనివాస్ తలదూరుస్తూ ఇబ్బందిలకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు ఈ నెల 11తేదిన పోతుగల్ రైతువేదిక ప్రాంగణంలో గ్రామసభ అనంతరం పాలక వర్గసభ్యులందరం కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం లో సమావేశ గదిలో స్థానిక ప్రజలు ఇచ్చిన పిర్యాదులపై కొన్ని చేయవలసిన పనులుగురించి చర్చించుకోవాలని వెళ్లగా రూముకి తాళం వేసి ఇవ్వలేదాన్నారు ఇదే విషయంపై కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్ళాటంతో సంబంధిత అధికారులు త్వరలోనే విచారణ చేపట్టి ఏదైనా తప్పు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకుంటమాని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు .

## ఎమ్మెల్యే కడియంను కలిసిన భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 23:

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన స్వగృహంలో సోమవారం కలిసి ఏప్రిల్ 7న జనగామలో నిర్వహించే జిల్లా మహాసభకు హజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఎన్ఆర్ కె ఎస్ నాయకులు రాసమల్ల కొమ రయ్య, దశరథం, మహేందర్, ఇమ్మడిశెట్టి రాజు, తూడి అంజయ్య, నర్సయ్య. నిర్మల సత్యం తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సంస్థలో సమ్మె సైరన్


- నోటీసు అందజేసిన జేఏసి
- ఎల్లారెడ్డిలో పట్టణ కేంద్రంలో కామారెడ్డి జిల్లా స్థాయి కీలక సమావేశం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/మార్చి 23/అక్షరం న్యూస్: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తు న్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీవీఏఇజెఏసి) ఆధ్వర్యంలో సమ్మె సైరన్ మోగింది ఈ మేరకు కామారెడ్డి జిల్లా స్థాయి సమావేశాన్ని సోమవారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో నిర్వహించారుఈ సమావేశంలోఆర్టిసన్ కా ర్మికులకు కన్వర్షన్ అమలు చేయడం( ఏపీ ఎస్ఈబి)ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీనిబం ధనలు వర్తింపజేయడం(టీజీ ఎన్పీడీసీఎల్ ) తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పరిధిలోపనిచేస్తున్న అన్ మ్యాండ్ కార్మికులను (టీజీఎస్పీడీసీఎల్) తెలంగాణ స్టేట్ సౌతర్న్ పవర్ డిస్ట్రిబ్యూ షన్ కంపెనీ లిమిటెడ్ తరహాలో ఆర్టిసన్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశా రు ఈఅంశాలపై సమ్మె నోటీసు జారీ చేసిన ట్లునాయకులుతెలిపారు కార్మికుల హక్కు ల సాధనకోసం చేపట్టే సమ్మెను విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందిం చాలని కోరారు ఈ సమావేశంలోటీజీఎస్పీ డీసీఎల్ కంపెనీ కన్వీనర్ హెచ్ శ్రీకాంత్ కా మారెడ్డి జిల్లా చైర్మన్ బి హరికృష్ణ కో-చైర్మన్ భీంరాజ్ కో-కన్వీనర్ బినివార్తి వర్కింగ్ ప్రెసి డెంట్ ఏకిష్టగౌడ్ జాయింట్ సెక్రటరీఏ రాఘ వచారి ఎల్లారెడ్డి డివిజన్ చైర్మన్ టి రాజేం దర్ కన్వీనర్ యం రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- డి ఎల్ పి ఓ: సురేందర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 23/అక్షరంన్యూస్:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నికి ప్రభుత్వంఅన్నివిధాలుగా సహకరిస్తుం దని ఇండ్ల నిర్మాణాలు నిర్ణీత సమయంలో పూర్తి చేసుకోవాలని డిఎల్ పి ఓ సురేందర్ లబ్ధిదారులకుసూచించారు99రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయన సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని బిక్నూర్ గ్రామాన్నిసందర్శించారుగ్రామంలో నూతన నిర్మాణంలోఉన్నఇందిరమ్మ ఇండ్ల తో పాటు మహిళా సంఘ భవనాన్ని పరిశీ లించారునిర్మాణాలుత్వరితగతిన పూర్త య్యే విధంగా చర్యలు చేపట్టాలని సంబం ధిత అధికారులకుసూచించారు ఈ కార్యక్ర మంలో గ్రామసర్పంచ్ చాకలిసాయిలుఉప సర్పంచ్ మ్యాతరీఆంధ్రయ్య వార్డుసభ్యు లు పంచాయతీ కార్యదర్శి స్వప్న కారోబార్ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# లక్కీడ్రా విజేతలకు బహుమతుల పంపిణీ..

- క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ మార్చి 23 / అక్షరం న్యూస్ –: :

నగరంలోని బోనకల్ రోడ్డు శ్రీరాం హిల్స్ లోని ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో హైదరాబాద్‌కు చెందిన 'స్పార్కా జ్యువల్స్' ఆధ్వర్యంలో ఈ నెల 21,22వ తేదీల్లో నిర్వహించిన 'స్వర్ణ ఉత్సవం' ప్రదర్శన ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రా విజేతలకు సోమవారం నగదు బహుమతులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అందజేశారు.








### వినియోగదారులకు చేరువగా వినూత్న డిజైన్లు..

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ జ్యువెలరీ సంస్థ స్పార్కా వారు ఖమ్మం నగర వాసుల కోసం ప్రత్యేకంగా ఈ ప్రదర్శనను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, సరికొత్త మోడళ్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చారని కొనియాడారు. కేవలం వ్యాపారమే కాకుండా, లక్కీడ్రా ద్వారా వినియోగదారులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందించడం సంతోషకరమన్నారు. ఇలాంటి ప్రదర్శనలు స్థానిక ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణాలను ఎంచుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని ఆయన వివరించారు.

### లక్కీడ్రా విజేతలు వీరే..

లక్కీడ్రాలో శ్రీరాం హిల్స్‌కు చెందిన వై. కృష్ణ ప్రసాద్ ప్రథమ బహుమతిగా రూ. 25,111 నగదును అందుకోగా, ఎ. వరలక్ష్మి ద్వితీయ బహుమతిగా రూ. 15,111 నగదును గెలుచుకున్నారు.




# విప్లవ వీరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం

- నేటి యువతకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తి
- ఉరికొయ్యను చిరునవ్వుతో ముద్దాడిన ధీశాలురు భగత్ సింగ్ త్రయం
- దేశ భక్తుల బలిదానాలను మరువకూడదు
- అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం యువత పోరాడాలి
- విప్లవ పంథాలో పయనించి భారతాన్ని కాపాడుకుందాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

- సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి
- అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాలులర్పించిన సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/23 మార్చ్/ అక్షరం న్యూస్:

దేశంకోసం, సమసమాజ స్థాపనకు అమరులైన విప్లవ వీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, వారి బలిదానాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్'ల 95వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విప్లవ వీరుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ బ్రిటిష్ నిరంకుశ పాలనపై ఎదిరించి పోరాడి, అతి చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ త్రయం ధైర్యసాహసాలు నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కేవలం బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడమే కాకుండా, సమాజంలో దోపిడీ లేని, సమానత్వంతో కూడిన వ్యవస్థను నిర్మించాలని వారు కలలు కన్నారని గుర్తుచేశారు. ఆ అమరవీరుల ఆశయాల కోసం నిరంతరం పోరాడటమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు. నేటి పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నారని, దీనికి వ్యతిరేకంగా విప్లవ వీరుల స్ఫూర్తితో పోరాటాలు సాగించాలన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, అప్పుడే వారి త్యాగాలకు సార్థకత చేకూరుతుందని తెలిపారు. దేశభక్తి అనేది కేవలం మాటలకే పరిమితం కాకుండా, పేద అణగారిన వర్గాల సంక్షేమం కోసం పని చేయడంలోనే ఉందని అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రక త్యాగాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పోరాట పంథాలో పయనించి దేశాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త విప్లవ వీరుల బాటలో పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, వి మల్లికార్జున్, గోనె మని, నాయకులు మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.




## సేవ్ సింగరేణి జాతను మరియు ఈ నెల 30న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట జరుగు మహాధర్నా ను,వంట వార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సేవ్ సింగరేణి పోరు జాత పై కొన్ని సంఘాలు విమర్శలు చేయడం సరైంది కాదు.
- కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ పరిరక్షణ కోసం పోరాడుతున్న ఏఐటియుసి కి సంఘీభావం తెలపకుండ విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నాం.
- అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా.


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 మార్చ్ /అక్షరం న్యూస్ :

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఏర్పాటు చేసిన సేవ్ సింగరేణి పోరు జాత పై కొన్ని కార్మిక సంఘాలు విమర్శలు చేయడం సరైంది కాదని, సంఘీభావం తెలిపి కార్మికుల ఐక్యతను చాటాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య పేర్కొన్నారు. సోమవారం శేషగిరిభవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఏఐటియుసి సేవ్ సింగరేణి పోరు జాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని వారు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల ను పరిష్కారం చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి రావాల్సిన 50 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా సంస్థ ను నిర్వీర్యం చేస్తుందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి కొత్త గనులు ఇవ్వడం లేదని, దీని వల్ల ఉన్న బొగ్గు గనులు మూత పడె అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. సంస్థ కు బకాయిలు వస్తైనే అన్ని కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని వారు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఏఐటియుసి సేవ్ సింగరేణి జాతా పోరాట కార్యక్రమం తీసుకుందని వారు పేర్కొన్నారు. ఈ జాతా పై ఐఎన్టీయుసి, సిఐటియు, హెచ్ ఎం ఎస్ యూనియన్ లు కార్మిక వర్గాన్ని బలహీన పరిచే విధంగా, ఐక్యతను దెబ్బ తీసే విధంగా విమర్శలు చేయడాన్ని వారు ఖండించారు. కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ పరిరక్షణ కోసం చేస్తున్న ఇట్టి జాతా కు సంఘీభావం తెలపకుండ కార్మిక వర్గాన్ని తప్పు దోవ పట్టించడమేనని వారు పేర్కొన్నారు. పోరు జాతా లో సింగరేణి కార్మికులకు చెందిన డిమాండ్ లు ఉన్నాయని, వాటి పరిష్కారానికి పోరాట కార్యక్రమం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ జాతా ఈ నెల 30 వరకు కొనసాగుతుందని, కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు వంట వార్పు, ముట్టడి కార్యక్రమం ఉంటుంది దీనిని విజయవంతం చేయాలని వారు కోరారు. యాజమాన్యం , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారం చూపకుంటే ఎప్రిల్ లో సమ్మెకు పిలుపు నిస్తామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సముద్రాల సుధాకర్,సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్,నితిన్, టి నాగయ్యా,అనంతలక్ష్మి, జే రమేష్, నరేష్,మల్లికార్జున్,భరణి,కమల్,బండారి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణలో నవోదయ విద్యాలయాల విస్తరణ పరిస్థితి ఏంటి..?

- పెద్దపల్లి, మంచిర్యాలపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ మార్చి 23/ అక్షరం న్యూస్ – ::

దేశంలోని ప్రతి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని కేంద్రం ప్రకటించినప్పటికీ, తెలంగాణలో ఆ లక్ష్యం ఇంకా పూర్తిగా అమలు కాలేదని, కొత్త జిల్లాల్లో నవోదయాల ఏర్పాటు ఎందుకు జరగడం లేదని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ప్రతిపాదనలు ఉన్నాయా? ఉంటే అవి ఏ దశలో ఉన్నాయో వివరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో సోమవారం ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి సమాధానం ఇస్తూ దేశవ్యాప్తంగా నవోదయాల ప్రస్తుత పరిస్థితిని వివరించారు.

### తెలంగాణలో పరిమిత విస్తరణ..

దేశంలో 689 జవహర్ విద్యాలయాలు ఉండగా..తెలంగాణలో మాత్రం ఈ పథకం విస్తరణ పూర్తి కాలేదు. రాష్ట్రంలో 16 నవోదయ విద్యాలయాలు మాత్రమే మంజూరై, వాటిలో 15 ప్రస్తుతం పనిచేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, సిద్ధిపేట తదితర జిల్లాల్లో ఇవి కొనసాగుతున్నాయి. అయినప్పటికీ మరికొన్ని జిల్లాలు ఇంకా ఈ అవకాశానికి దూరంగా ఉన్నాయి.

### కొత్త నవోదయాల మంజూరుపై కేంద్ర మంత్రి స్పష్టత ఇస్తూ..

రాష్ట్ర ప్రభుత్వాలు భూమి ఉచితంగా కేటాయించడం, తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడం, మౌలిక వసతులు కల్పించడం వంటి షరతులు నెరవేరితేనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రతిపాదనలు కూడా ఈ ప్రమాణాలపైనే ఆధారపడి ఉన్నాయని వివరించారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేయూత



శంకరపట్నం/కరీంనగర్/ మార్చి 23/అక్షరం న్యూస్ :-

శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన అంతడుపుల నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాన్ని టీపీసీసీ సభ్యులు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి పార్టీ నాయకులు 50 కిలోల బియ్యాన్ని,10 వేల రూపాయల నగదును అందజేశారు. కష్టాలలో ఉన్నవారికి పార్టీ అండగా ఉంటాదని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గొట్టే మధు, అంతడుపుల సతీష్, ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నాపూర్‌లో రూ.10లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు




శంకరపట్నం/కరీంనగర్/ మార్చి 23అక్షరం న్యూస్:-

శంకరపట్నం మండలం కన్నాపూర్‌లో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కన్నాపూర్ గ్రామానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు.గ్రామ సర్పంచ్ నూనె రమా–శ్రీనివాస్,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూనె అశోక్,పంచాయతీ కార్యదర్శి రాజేష్,మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ శంకరపట్నం మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గొట్టే మధు,గ్రామ శాఖ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ తాటికొండ సదానందం,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల గోడలపై రాజకీయ చిత్రాలపై బీజేపీ నేత తీవ్ర విమర్శలు



చొప్పదండి /కరీంనగర్,మార్చి 23 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల గోడలపై రాజకీయ నాయకుల చిత్రాలు వేయడంపై బీజేపీ నాయకుడు తాడూరి శివకృష్ణ తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యాసంస్థలను రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రజల పన్నుల డబ్బుతో నడుస్తున్న ప్రజా ఆస్తులని, అలాంటి ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు వేయడం తగదని అన్నారు. చిన్నారులు చదువుకునే పాఠశాలల వాతావరణం రాజకీయ రహితంగా ఉండాలని, విద్యకు సంబంధించిన అంశాలు, ప్రేరణాత్మక సందేశాలు మాత్రమే ఉండాలని సూచించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్ల వంటి అవసరాలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో గోడలపై రాజకీయ నాయకుల చిత్రాలు వేయడం ప్రాధాన్యతల లోపాన్ని సూచిస్తోందని విమర్శించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను రాజకీయ ప్రభావం నుంచి దూరంగా ఉంచి విద్యార్థుల విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.

## రైతు పక్షపాతి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- **వారం రోజుల్లో మక్కల కొనుగోలు కేంద్రానికి ఎమ్మెల్యే హామీ**
- **చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



చొప్పదండి /కరీంనగర్,మార్చి 23( అక్షరం న్యూస్ )

ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి పనిచేసి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఎలాంటి అవస్థలు పడకుండా వారి ధాన్యాన్ని దర్జాగా గిట్టుబాటు ధరకు అమ్ముకొని రైతులు లాభాలు గడించి రైతే రాజుగా జీవించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారని, మొక్కజొన్న పంట కోతకు వచ్చే సమయం వచ్చినందున రైతులు తమ పంటను తొందరపడి తక్కువ ధరలకు అమ్ముకోకుండా ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు అమ్ముకొని ఎక్కువ లాభాలు గడించాలనే సదుద్దేశంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లోపు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ గతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన విధానాన్ని అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న స్థలం రైతుల ధాన్యం పోసుకోవడానికి సరిపోక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతులు మార్కెట్ చైర్మన్ మహేష్ ని కలిసి తమ గోడు వెళ్ళబుచ్చుకోగా ఆ విషయాన్ని మేడిపల్లి సత్యం విన్నవించగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో ఉన్న స్థలాన్ని కూడా ధాన్యం ఆరబోసుకోవడానికి కలెక్టర్ పై అధికారులతో మాట్లాడి రైతుల పక్షాన నిలబడి రైతు పక్షపాతిగా నిలిచారు. ఇప్పుడు కూడా రైతులు అడిగిన కోరికను రైతుల పక్షాన ఎమ్మెల్యేకి విన్నవించడంతో ఎమ్మెల్యే సత్యం గారు సానుకూలంగా స్పందించి వారం రోజుల్లోపు మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తానని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని రైతుల పక్షాన మార్కెట్ కమిటీ తరఫున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పెరుమాండ్ల రవీందర్,ఈర్లస్వామి,చిలుక సంజీవ్,పత్తిపాక నరేష్,యాంసాని సాంబమూర్తి పాల్గొన్నారు.

# అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు రావాలి

- ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొడదాం
- కార్మిక చట్టాల సవరణలతో యాజమాన్యాలకే మేలు
- సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలి
- కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని రాజీలేని పోరాటం
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలి
- కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి
- సంఘటిత, అసంఘటిత కార్మిక శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 మార్చ్/ అక్షరం న్యూస్:

కొత్తగూడెం: కార్మిక హక్కుల రక్షణకు ఐక్య పోరాటాలే శరణ్యమని, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా విలువునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను




కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను బానిసలుగా వదాస్తోందని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కనీస వేతనం అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడాన్ని అడ్డుకోవాలని, కార్మిక శ్రేణులు రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా చలో అసెంబ్లీ, కలెక్టరేట్ ముట్టడి వంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏఐటీయూసీ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి మహాసభలకు ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, వంగ వెంకట్, జి వీరాస్వామి, గెడ్డాడు నగేష్, గౌనె మని, వేల్పుల మల్లికార్జున్, ఎండి నజీర్ అహ్మద్, పిట్టల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత కోసమే హిందూ సమ్మేళనం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 23/అక్షరంన్యూస్:

హిందువుల ఐకమత్యమే లక్ష్యంగాఏప్రిల్ 7నఉదయం10గంటలకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రా ఘవులు ఫంక్షన్ హాల్లో హిందూ సమ్మేళన కమిటీఆధ్వర్యంలోహిందూసమ్మేళన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షు డు నాగరాజు గౌడ్ తెలిపారు సోమవారం రాత్రి పట్టణ కేంద్రంలోని పోచమ్మ ఆలయం లో విశ్వహిందూపరిషత్ కార్యకర్తలసమా వేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సమాజం కులాల కు అతీతంగా ఐక్యంగా ఉండాలని





గడప లోపలే కులమని గడప దాటితే హిందువు లంతా ఒక్కటేననే నినాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారుఏప్రిల్ నెలలో సు మారులక్షకు పైగా విశ్వహిందూ పరిషత్ సమ్మేళనాలు జరుగుతున్నాయని తెలిపా రు హిందూ సమాజ ఐక్యత అంటే ఇతరు లనుహింసించడంనష్టపరచడంకాదని హిం దువులంతా కులాలకతీతంగా ఐక్యంగా ఉ న్నామనేసందేశాన్నితెలపడమేదీని ముఖ్య ఉద్దేశమనిఅన్నారుఈ కార్యక్రమంలో విశ్వ హిందూపరిషత్ జిల్లాస్థానిక నాయకులతో పాటుపార్టీలకతీతంగావివిధరాజకీయపార్టీ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు

# వేసవిలో శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..

ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయడానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి. ఇనుము లోపం వల్ల అనీమియా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య భారతీయ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలోని పలు ముఖ్యమైన ప్రక్రియలకు కూడా ఇనుము అవసరం. ఇనుము స్థాయిని పెంచుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఆహారాల్లో హీమ్ ఐరన్ (జంతు ఆహారాల్లో), నాన్-హీమ్ ఐరన్ (మొక్కల ఆహారాల్లో) అనే రెండు రకాల ఐరన్ లభిస్తాయి. ఈ రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇనుము అందుతుంది. వేసవిలో ఐరన్ ను అందించే అనేక భారతీయ ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి.

### దానిమ్మ పండ్లు, బీట్ రూట్..

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్-హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్‌రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికీ, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.




### మునగ ఆకులు, విటమిన్ సి..

మునగలో ప్లాంట్-బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్-హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్‌ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

హైదరాబాద్, మార్చి 23 అక్షరం న్యూస్

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయ వ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమే స్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది. క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే



ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

## ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం

- మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి,మార్చి23 అక్షరం న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్‌ఆర్ (÷ాఖీ) రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

## ఇంటిపై దాడి..అంబటి ఫిర్యాదు

- ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం దారుణం
- న్యాయం చేయకపోతే సుప్రీం కోర్టు గడప తొక్కుతా



గుంటూరు,మార్చి23 అక్షరం న్యూస్

తన ఇల్లు, ఆఫీసుపై జరిగిన దాడిపై చర్యలు తీసుకోవాలంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి కేసులో విచారణ అధికారిని మార్చాలని, నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కస్టోడియల్ టార్చర్ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని రెండు ఫిర్యాదులు చేశారు. టీడీపీ నాయకుల దాడికి పోలీసులు పూర్తిగా సహకరించారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని తాను ఫిర్యాదు చేసే వరకూ కేసు నమోదు చెయ్యలేదన్నారు. ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసు నమోదు చేసినా జైలులు పంపి తన ఇంటిపై దాడి చేసినవారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారన్నారు. పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు నా కేసు వ్యవహారంలో దారుణంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఇక్కడ న్యాయం జరగకపోతే హైకోర్టు, అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామని తేల్చిచెప్పారు. జనవరి 31న తన ఇల్లు, కార్యాలయంపై సుమారు 7 గంటల పాటు

దాడి జరిగిందని ఆరోపణ చేశారు. దాడి తర్వాత తనను అరెస్ట్ చేసి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదల చేసినట్లు వెల్లడించారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయలేదని విమర్శలు చేశారు. పిర్యాదు చేసిన తర్వాతే కేసు నమోదు చేశారని ఆరోపణలు చేశారు. తన ఇంటిపై దాడి, హత్యాయత్నం, ఆస్తి నష్టం కేసులు నమోదు చేయాలన్నారు. సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు జరపాలని, నల్లపాడు పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్ స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ ఘటన వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఉన్నారని ఆయన ఆరోపించిన అంబటి రాంబాబు.. అలాగే టీడీపీ నేతలతో పోలీసులు కుమ్మక్కయ్యారని కూడా విమర్శించారు. తనపై నమోదైన కేసులు, అరెస్ట్ విధానంపై ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినట్లు తెలిపారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

### క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

హైదరాబాద్,మార్చి23 క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷-గ్గ÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷-గ్గ÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్గ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷-లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వ్యవహారం

- ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం
- తక్షణం కోర్టు ముందుకు రావాలని ఆదేశం

హైదరాబాద్,మార్చి23 రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏడాదిగా బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఆర్థిక కార్యదర్శి పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు అర్ధరాత్రి వరకైనా కోర్టులోనే ఉంటాము.. . ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఆర్థిక కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం వారి పిటిషన్‌కు విచారణకు వచ్చింది. ఈ పిటిషన్ విచారిస్తూ సోమవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆర్థిక కార్యదర్శికి ఆదేశించినప్పటికీ, కోర్టుకు రాకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే తెలుసు కదా. రాలేనని ముందే చెప్తే మినహాయింపు ఇచ్చేవాళ్ళం. కానీ ఈరోజు ఎంత రాత్రయినా ఆర్థిక కార్యదర్శి కోర్టులో హాజరు కావాల్సిందేనని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

## దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

### నోటీసులు జారీ చేసిన హైకోర్టు

హైదరాబాద్,మార్చి23 ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

## సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

- అభినందనలు తెలుపుతో ఎక్స్‌లో పవన్ పోస్ట్



అమరావతి,మార్చి23 ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ అధిపతిగా నిరవధికంగా 8,931 రోజుల సేవ పూర్తి చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోడీ రాజకీయ ప్రయాణం, భారత ప్రధానిగా కొనసాగుతూ దేశానికి విశేష సేవలు అందించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పదవిలో గడిపిన కాలం మాత్రమే కాకుండా, అచంచల సంకల్పం, అలసటలేని కృషి, దేశ సేవకు అంకితమైన జీవితం ప్రధాని మోడీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని ఆయన అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. 'గ్రాస్ రూట్ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి దేశాన్ని నడిపిస్తూ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చారు' అని పవన్ కల్యాణ్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, త్యాగం, అపార కృషితో కొనసాగుతున్న నాయకత్వం దేశ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. మౌలిక వసతులు, పేదల సాధికారత, డిజిటల్ మార్పులు వంటి రంగాల్లో ప్రధాని మోడీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచడంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు పవన్ కల్యాణ్? ఈ మైలురాయి నిజమైన నాయకత్వం స్థిరత్వం, నిబద్ధత, స్వార్థరహిత సేవపై ఆధారపడుతుందని గుర్తుచేస్తుందని అన్నారు. ఇక, ప్రధాని మోడీకి మరింత ఆరోగ్యం, శక్తి కలగాలని, దేశసేవలో ఇంకా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు..

## తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

### కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ,మార్చి23 తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.

# మే1న రిలీజ్ కానున్న గాయపడ్డ సింహం




టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం మూవీ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. టైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసు కునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని టైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుద తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే అన్నమాట. దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్, ఖక్షు స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేశ్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.


## రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

### 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్



తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయా ల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే దయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు.

ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపిం చబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.



# దురంధర్2 కలెక్షన్ల దూకుడు

- ప్రపంచవ్యాప్తంగా రూ.750 కోట్ల కలెక్షన్లు
- తన నటజీవితాన్ని గుర్తు చేసుకున్న గౌరవ




ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం చారిత్రక వసూళ్లను సాధించి, హిందీ సినీ చరిత్రలో సరికొత్త మైలురాళ్లను నెలకొల్పింది. నాలుగు రోజుల్లోనే 'ధురంధర్ 2' ప్రపంచవ్యాప్తంగా రూ.750 కోట్ల కలెక్షన్లతో దూసుకుపోతోంది. బుధవారం జరిగిన పెయిడ్ ప్రివ్యూల ద్వారానే రూ.43 కోట్లు సాధించిన ఈ సినిమా, ఆదివారం ఒక్కరోజే దేశీయంగా అత్యధికంగా రూ.115 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. హిందీ చిత్రసీమలో షారుఖ్ ఖాన్ 'పఠాన్' నెలకొల్పిన రూ. 287 కోట్ల ఓపెనింగ్ వీకెండ్ రికార్డును 'ధురంధర్ 2' సునాయాసంగా అధిగమించింది. ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా రూ.180 కోట్లు వసూళ్లతో ఈ చిత్రం ప్రభంజనం సృష్టిస్తోంది. ఇకపోతే 'ధురంధర్ 2' సంచలనం సృష్టిస్తోన్న వేళ.. ఇందులో కీలకపాత్రలో నటించిన సీనియర్ నటుడు గౌరవ్ తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రంలో మహమ్మద్ ఆలం పాత్రతో మెప్పించిన ఆయన తాజాగా ఓ లేఖను పంచుకున్నారు. 1998లో తాను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తన తల్లిదండ్రులకు రాసిన లేఖను షేర్ చేశారు. దిల్లీ నుంచి ముంబయి వచ్చిన రోజుల్లో తన ఆర్థిక ఇబ్బందులను అందులో ప్రస్తావించారు.

'ఇది 1998లో మా అమ్మనాన్నలకు రాసిన లేఖ. నేను ముంబయికి వచ్చి అప్పటికి నెల రోజులు కూడా కాలేదు. అప్పట్లో ఈమెయిల్‌లు లేవు, కేవలం ఉత్తరాలే. ఆ తర్వాత టీవీ, సినిమాలు, యాడ్స్, రేడియో, రీల్స్.. ఇలా ఎన్నో ఒడుదొడుకులతో నా ప్రయాణం సాగింది. అప్పట్లో నా భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియదు కానీ, నేనెప్పుడూ ఆశను కోల్పోలేదు. నాకు అండగా నిలిచిన మా అమ్మనాన్నలకు ధన్యవాదాలు' అంటూ లేఖను పంచుకున్నారు. అందులో తన తల్లిదండ్రులకు అప్పటి పరిస్థితిని వివరించారు గౌరవ్. 'ప్రస్తుతానికి డబ్బు పరంగా ఏమీ కలిసిరావడం లేదు. కానీ, త్వరలోనే మంచి జరుగుతుందని ఆశిస్తున్నాను. దిల్లీతో పోలిస్తే ఇక్కడ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఖర్చు తగ్గించుకోవడానికి నేను స్నేహితుడితో కలిసి ఓ చిన్న గదిలో ఉంటున్నాను. టెలిఫోన్, విద్యుత్, గ్యాస్, నీటి బిల్లులతో పాటు భోజనం ఖర్చులు కూడా ఇద్దరం కలిసే పంచుకుంటున్నాం. భవిష్యత్తుపై ఆశతో జీవిస్తున్నాను. కానీ నేను నేర్చుకోవాల్సింది ఇంకా చాలా ఉంది' అని రాసి ఉన్న లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీనిపై బాలీవుడ్ ప్రముఖులు స్పందిస్తున్నారు. పట్టుదలతో శ్రమిస్తే ఏదో ఒకరోజు గుర్తింపు లభిస్తుందంటూ ప్రశంసిస్తున్నారు.

# నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు

- ఎవరైనా మోసం చేయాలని చూసే ఫిర్యాదు చేయండి
- గాయని మంగ్లీ ప్రకటన విడుదల




ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ÷నాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు, ÷నాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు. ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనతో, మంగ్లీ పేరును వాడుకొని జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఇటీవల మంగ్లీ పాన్-ఇండియా చిత్రం ఐఆ: ది డెవిల్ సినిమా కోసం ఒక పాట పాడింది. 'సర్కే చునర్ తేరి సర్కే' పాటలో డబుల్ మీనింగ్ లిరిక్స్ ఉన్నాయనే ఆరోపణలతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో మంగ్లీ సోషల్ మీడియాలో స్పందిస్తూ? 'ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ ఈ పాటను తొలగించాం. అనుకోకుండా జరిగిన పొరపాటుకు హృదయపూర్వక క్షమాపణలు' అని తెలిపారు.

# బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రశంసలు







టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర్' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# సత్తా చాటేందుకు గుజరాత్ టైటాన్స్ రెడీ..

ఆలస్యంగా వచ్చినా... అదరగొట్టింది. గుజరాత్ టైటాన్స్ ఇండియన్ ప్రీయర్ లీగ్ లో ఓ సంచలనంగా నిలిచింది. ఆరంభ సీజన్లో అడుగుపెట్టిన జట్లకు సాధ్యం కాని ఐపీఎల్ ట్రోఫీ.. మధ్యలో వచ్చిన గుజరాత్ సాధికార విజయాలతో చేజిక్కించుకుంది. నాలుగేళ్ల క్రితం గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ లో అడుగుపెట్టింది. అద్భుత ప్రదర్శనతో అగ్రస్థానంలో నిలిచి.. ఛాంపియన్లకే షాకిచ్చింది. 2022 సీజన్లో ఛాంపియన్ గా నిలిచింది. ఈ సీజన్ లో గుజరాత్ టైటాన్స్ పెర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతుందనేది ఆసక్తి నెలకొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో గుజరాత్ అడుపెట్టడమే అరుదైన సందర్భం. కాలుమోపిన తొలి సీజన్... లోనే గుజరాత్ టైటాన్స్... ఐపీఎల్ లో వరుస విజయాలతో దూసుకుపోయింది. 2008లో ఆరంభమైన ఐపీఎల్ సీజన్ లో అడుగుపెట్టిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ జట్లు ఇప్పటికీ ఐపీఎల్ ట్రోఫీని సాధించడం కలగా మారింది. ఆరంగేట్రం చేసిన తొలి యేడాదే గుజరాత్ టైటాన్స్ మాత్రం 2022లో తొలి సారిగా ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. గుజరాత్ టైటాన్స్ కు ఆరంభ సీజన్లో టీమిండియా ప్లేయర్ హార్థిక్ పాండ్యా కెప్టెన్ గా వ్యవహరించి జట్టును ముందుకు నడిపించాడు. జట్టు సభ్యులను సమన్వయం చేసుకుని అన్ని మ్యాచుల్లో అద్భుతంగా ఆడి



సత్తాచాటారు. రెండేళ్లు గడిచిన తర్వాత మూడో సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు కెప్టెన్ హార్దిక్ పాండ్య దూరమయ్యాడు. దీంతో ఇబ్బంది గుజరాత్ టైటాన్స్... పెద్దగా ప్రదర్శన చేయలేకపోయింది. కేవలం అయిదు విజయాలతో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే మళ్లీ పుంజుకున్న గుజరాత్ టైటాన్స్ నాలుగో సీజన్లో వరుస విజయాలను సాధించింది. ప్లేఆఫ్స్ చేరుకుంది. ఇపుడు గుజరాత్ టైటాన్స్ సమర్థవంతమైన జట్టుగా మారింది. యువ క్రికెటర్ శుభ్ మన్ గిల్ కెప్టన్ గా వ్యవహరిస్తున్నాడు. అనుభవం కలిగిన ఆటగాళ్లు.. యువ క్రికెటర్లతో గుజరాత్ టైటాన్స్.... సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఈ సీజన్‌లో ప్రధాన జట్లలో గుజరాత్ టైటాన్స్ నిలిపి.. మరోసారి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకోవాలని గుజరాత్ టైటాన్స్ జట్టు ఎదురు చూస్తోంది. శుభ్ మన్ గిల్ సారథ్యంలో పాత సభ్యులతోనే జట్టు కొనసాగుతుండటం జట్టు బలంగా ఉంది. విదేశీ సీనియర్ ఆటగాళ్లు... ఇండియన్ యువ క్రీడాకారులతో సమన్వయం కుదిరింది. ఆటగాళ్ల మధ్య మంచి కెమిస్ట్రీ ఉండటాన్ని గుర్తించిన గుజరాత్ టైటాన్స్ ఫ్రాంఛైజీ వేలానికి ముందు ఆ జట్టు 20 మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకుంది. కొత్త సీజన్ కోసం నిర్వహించిన వేలంలో కొత్తగా జేసన్ హోల్డర్, అశోక్ శర్మ, టామ్ బాంటన్, ల్యూక్ వుడ్, తెలుగబ్బాయి పృథ్వీరాజ్ యర్రాలను తీసుకుంది. ఈసారి తుది జట్టులో పెద్దగా మార్పులు లేకుండానే బరిలో దిగబోతుంది. గుజరాత్ టైటాన్స్ జట్టులో కెప్టన్ శుభ్‌మన్ గిల్, చురుకు దనంతో పరుగులు సాధించే సాయి సుదర్శన్, స్టైలిష్ షాట్లతో విరుచుకుపడే బట్లర్‌లతో టాప్ ఆర్డర్ టైటాన్స్‌కు ప్రధాన బలం అనడంలో సందేహం లేదు. ఓపెనర్లు గిల్, సుదర్శన్... క్రీజులో కుదురుకుని నిలకడైన ఆటతీరుతో గుజరాత్‌కు వెన్నెముకగా ఉంటున్నారు. మంచి ఆరంభాలతో గుజరాత్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ఐపీఎల్ జట్లకు సవాలు విసురుతోన్న ఢిల్లీ




అద్భుతమైన ఆటగాళ్లతో జట్టును కూడగట్టుకుని సత్తాచాటేందుకు సమాయాత్తమైంది ఢిల్లీ క్యాపిటల్స్. ఈ సీజన్లో ఐపీఎల్ జట్లకు ఢిల్లీ సవాలు విసురుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఆటగాళ్ల సత్తా ఏంటి? ఎవరు ఎలాంటి ప్రభావం చూపబోతున్నారనేది ఆసక్తికరమైన అంశంగా మారింది. ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ సమరానికి సన్నద్ధమైంది. సమర్థవంతమైన ఆటగాళ్లతో సరికొత్తగా మారిపోయింది. ఇండియన్ క్రికెటర్ లోకేశ్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్ సారథిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏరికోరి ఎంచుకున్న ఆటగాళ్లతో జట్టును సిద్ధంచేశారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ లో చురుగ్గా వ్యవహరించే ఆటగాళ్లతో ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్లో అదరగొట్ట బోతున్నారు. ఇప్పటిదాకా సాధ్యం కాని ట్రోఫీని చేజిక్కించుకోవాలని లోకేశ్ రాహుల్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఐపీఎల్ సీజన్లో ఢిల్లీ క్యాపిటల్స్ ప్రత్యర్థి జట్లను బెంబేలెత్తించబోతోంది. ఐపీఎల్ మ్యాచుల్లో భారీ స్కోర్లను సాధించి... సాధికార విజయాలతో ట్రోఫీ చేజిక్కించుకోవాలని లోకేశ్ రాహుల్ జట్టును సిద్ధం చేశారు. ప్రతి జట్టును అంచనా వేసి.. బౌలింగ్ దళంతో బోల్తా కొట్టించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఐపీఎల్ మ్యాచులు జరిగే వేదికల్లో ఫీల్డింగ్ విషయంలో ఎక్కడా ఏమరుపాటు లేకుండా... ప్రత్యర్థి జట్లను తక్కువ పరుగులకే పరిమితం చేయాలని బౌలింగ్ దళం కసరత్తు చేస్తోంది. గడిచిన సీజన్లు వేరు... ఈ సీజన్ మనదే అనే సంకల్పంతో ఢిల్లీ క్యాపిటల్స్ పోరుకు సన్నద్ధమైంది. ఒక్కో ఆటగాడిది.. ఒక్కో నేపథ్యం. క్రీజులోకి రాగానే ఆవేశంతో ఆడకుండా... నింపాదిగా పరుగులు సాధించే లోకేశ్ రాహుల్ సారథ్యంలో... బ్యాటును ఝుళిపించే బ్యాట్స్ మెన్లు కరుణ్ నాయర్, డేవిడ్ మిల్లర్, బెన్ డకెట్, పాతుం నిషంక, పృథ్విషా, అభిషేక్ పోరెల్, ట్రిష్టన్ స్టబ్స్ పరుగుల వరద పారించేందుకు సన్నద్ధమయ్యారు. ఆటను మలుపు తిప్పగలిగే ఆల్ రౌండర్లు అక్షర్ పటేల్, సమీర్ రిజ్వీ, ఆశుతోష్ శర్మ, విప్రాజ్ నిగమ్, త్రిపురాణ అజయ్, నితిష్ రాణా, మాదవ్ తివారీ, అజయ్ మండల్ క్రికెట్ మైదానాల్లో ఆటతీరును ప్రదర్శించబోతున్నారు. ఐపీఎల్ సీజన్లలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు మాయాజాల బంతులను సంధించేందుకు కసరత్తు పూర్తి చేశారు. దిగ్గజ బ్యాట్స్ మెన్లను బంతులతో బోల్తా కొట్టించే మిచెల్ స్టార్క్, ప్రత్యర్థి జట్ల దూకుడుకు కళ్లెం వేసే నటరాజన్, హార్డ్ హిట్టర్లను ఆటకట్టించే కుల్దీప్ యాదవ్, దూకుడుతో చెలరేగే బ్యాట్స్ మెన్లను బంతులతో కట్టడిచేసే కైల్ జేమీసన్, పరిమిత పరుగులు ఇచ్చే దుష్మంత్ చమీరా, వికెట్లను పడగొట్టడమే లక్ష్యంగా బంతులు వేసే ముఖేశ్ కుమార్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో కీలక పాత్ర పోషించబోతున్నారు. గత సీజన్ లో మెరుపు ఇన్నింగ్స్ లతో ప్రత్యర్థి జట్లకు షాకిచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్... ఈ సీజన్లో వరుస విజయాలే లక్ష్యంగా ఆడాలని లోకేశ్ రాహుల్ జట్టును సిద్ధం చేశారు. లీగ్ దశలో మెరుగైన ప్రదర్శనతో భారీస్కోర్లు నమోదు చేసి, ప్రత్యర్థి జట్లపై ఒత్తిడి తీసుకురావడంతోనే విజయం సాధ్యమవుతుందని లోకేశ్ రాహుల్ భావిస్తున్నారు. ఐపీఎల్ జట్లను ప్రతిమ్యాచ్ లోనూ కట్టడి చేస్తేనే అత్యుత్తమ జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ ను నిలబెట్టేందుకు ఆటగాళ్లందరూ సహకరించాలని కెప్టన్ లోకేశ్ కోరారు. ఓపెనింగ్ బ్యాట్స్ మెన్ నుంచి టెయిల్ ఎండర్ దాకా బ్యాటింగ్ విన్యాసాలతో దడపుట్టించే విధంగా ఆటతీరు కొనసాగించబోతున్నారు. లక్ష్యం ఒక్కటే... ఆటలో గెలుపు ఓటములు సహజం... ఓడినా... మెరుగైన ప్రదర్శనతో అభిమానుల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఇన్నింగ్స్ సాగాలనే విధానంతో ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లు సంసిద్ధం కావాలని లోకేశ్ రాహుల్ భావిస్తున్నారు.

# 20 మంది కోర్ టీమ్‌తో టీమిండియా సిద్ధం


కికెట్ ప్రపంచంలో అతిపెద్ద సమరం వన్డే వరల్డ్ కప్ 2027కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, టీమిండియా సెలెక్టర్లు అప్పుడే తమ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేసేశారు. ఒకవైపు ఆటగాళ్లందరూ ఐపీఎల్ 2026 హడావుడిలో ఉంటే, మరోవైపు బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మాత్రం మిషన్ 2027 కోసం 20 మంది కోర్ టీమ్ (ప్రధాన ఆటగాళ్ల)ను దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం సెలెక్టర్లు వేస్తున్న వ్యూహాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. సౌతాఫ్రికా, జింబాబ్వేలోని పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామం. బంతి బాగా బౌన్స్ అవ్వడమే కాకుండా వేగానికి సహకరిస్తాయి. అందుకే సెలెక్టర్లు ఆరుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లను తమ 20 మంది జాబితాలో చేర్చారు. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణలతో పాటు యంగ్ సెన్సేషన్ హర్షిత్ రాణా కూడా ఈ రేసులో ఉన్నారు. అయితే, గత వరల్డ్ కప్‌లో వికెట్ల వేట సాగించిన మొహమ్మద్ షమీ పేరు ఈ లిస్టులో లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిట్‌నెస్, వయస్సు రీత్యా షమీని పక్కన పెట్టి యువతరం వైపు మొగ్గు చూపాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. చాలా కాలంగా అభిమానుల మనసులో మెదులుతున్న ప్రశ్న.. 2027 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉంటారా? అని. తాజా సమాచారం ప్రకారం, సెలెక్టర్లు సిద్ధం చేసిన 20 మంది జాబితాలో ఈ ఇద్దరు దిగ్గజాల పేర్లు కూడా ఉన్నాయి. జట్టుకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ, రోహిత్, కోహ్లీ అనుభవం జట్టుకు అవసరమని సెలెక్టర్లు భావిస్తున్నారు. యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, ఇషాన్ కిషన్ వంటి యువ ఆటగాళ్లకు వీరిద్దరి మార్గదర్శకత్వం తోడైతే కప్పు గెలవడం సులువని బోర్డు యోచిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌ను సెలెక్టర్లు ఒక గొప్ప ఆడిషన్ లాగా చూస్తున్నారు. పీటీఐ రిపోర్ట్స్ ప్రకారం.. సెలెక్షన్ కమిటీ సభ్యులు దేశవ్యాప్తంగా వివిధ మైదానాల్లో జరిగే మ్యాచులను ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. తాము అనుకున్న 20 మంది ఆటగాళ్ల ఫిట్‌నెస్, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్, ప్రస్తుత ఫామ్‌ను నిశితంగా గమనిస్తారు. ఐపీఎల్ ముగిసిన తర్వాత ఈ 20 మంది నుంచి తుది 15 మందిని వరల్డ్ కప్ స్క్వాడ్ కోసం ఎంపిక చేయనున్నారు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

జట్టులో బాలెన్స్ కోసం రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆల్ రౌండర్లకు చోటు ఖాయంగా కనిపిస్తోంది. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్ ప్రధాన అస్త్రంగా ఉండనున్నాడు. సౌతాఫ్రికా లాంటి పిచ్‌లపై కూడా మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయగల సత్తా కుల్దీప్‌కు ఉండటం ప్లస్ పాయింట్. మొత్తం మీద పక్కా ప్రణాళికతో, అనుభవం, స్పీడ్ కలగలిసిన జట్టును తయారు చేసే పనిలో సెలెక్టర్లు నిమగ్నమై ఉన్నారు.




## న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన సౌతాఫ్రికా..


### ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం




వెల్లింగ్టన్ వేదికగా జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు 19 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–2తో సమం చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఆఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో 145 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా బ్యాటర్ కానర్ ఎస్టర్‌హ్యూజెన్ 36 బంతుల్లో 57 పరుగులతో మెరుపు హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కివీస్ ఓపెనర్ టిమ్ రాబిన్సన్ 32 పరుగులతో శుభారంభం ఇచ్చినప్పటికీ, మిడిల్ ఆర్డర్ విఫలం కావడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో సౌతాఫ్రికా ఆటగాళ్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా స్పిన్నర్లు కేశవ్ మహారాజ్, ప్రినిలన్ సుబ్రాయన్ అద్భుతంగా బౌలింగ్ చేసి న్యూజిలాండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. అరంగేట్రం చేసిన సుబ్రాయన్ 13 పరుగులకే 2 వికెట్లు తీసి కివీస్ పతనాన్ని శాసించాడు. అలాగే కెప్టెన్ కేశవ్ మహారాజ్ 22 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టి తన అనుభవాన్ని చాటుకున్నాడు. ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ 3 వికెట్లు తీసి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బ తీశాడు. న్యూజిలాండ్ ఒకానొక సమయంలో 8.2 ఓవర్లలో 76/2 స్కోరుతో పటిష్టంగా కనిపించినా, ఆ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయి మ్యాచ్‌పై పట్టు కోల్పోయింది. న్యూజిలాండ్ జట్టులో టామ్ లాథమ్, మిచెల్ సాంట్నర్ వంటి సీనియర్ ఆటగాళ్లు లేకపోవడం ఆ జట్టుపై స్పష్టంగా కనిపించింది. ఐపీఎల్ 2026 కోసం కొంతమంది ఆటగాళ్లు భారత్‌కు బయలుదేరడం వల్ల కివీస్ తన రెండో శ్రేణి జట్టుతో బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ సొంతం చేసుకోవాలని భావించిన కివీస్‌కు సౌతాఫ్రికా గట్టి షాక్ ఇచ్చింది. సిరీస్ విజేతను నిర్ణయించే ఐదో మరియు చివరి టీ20 మ్యాచ్ బుధవారం క్రైస్ట్‌చర్చ్‌లో జరగనుంది. ఈ పోరులో ఎవరు గెలిస్తే వారే సిరీస్ విజేతగా నిలుస్తారు.

## హనుమాన్ చాలీసానే వింటాను

### ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య



ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య క్రీడా వర్గాల్లో ఎప్పుడూ హాట్?టాపిక్?గా నిలుస్తుంటాడు. రీసెంట్?గా అత్యంత ఖరీదైన ఫెరారీ 12 సిలిండ్రి కారును కొనుగోలు చేశాడు. దీని ఖరీదు రూ.8 కోట్లకు పైమాటే. ఈ లగ్జరీ కారులో పాండ్య రీసెంట్?గా తన గర్ల్?ఫ్రెండ్?తో కలిసి చక్కర్లు కొట్టిన వీడియోలు వైరల్?గా మారాయి. దీంతో అతడి లగ్జరీ లైఫ్ గురించి మరోసారి నెట్టింట చర్చ మొదలైంది. ఈ క్రమంలో హార్దిక్ తాజాగా చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం హార్దిక్ ఐపీఎల్ ప్రిపరేషన్స్?లో బిజీగా ఉన్నాడు. తాజాగా జట్టు బ్యాటింగ్ కోచ్? కీరన్ పొలార్డ్?తో ముంబయిలో ఓ ఈవెంట్?లో పాల్గొన్నాడు. ఇందులో అతడు మాట్లాడుతూ, హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఏ పాట కూడా ఇవ్వలేదని పేర్కొన్నాడు. తాను ఫెరారీ కారులో వెళ్తున్నప్పటికీ జర్నీ చేసేటప్పుడు 'హనుమాన్ చాలీసా'నే వింటానని తెలిపాడు. 'నాకు ఫెరారీ కారు ఉంది. అది ఎంత లగ్జరీ అయినప్పటికీ అందులో వెళ్తుంటే నేను హనుమాన్ చాలీసానే వింటాను. ఏ పాట కూడా హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఇవ్వలేదు. దీనిని అందరూ అంగీకరించాల్సిందే!' అని హార్దిక్ చెప్పాడు.అయితే అత్యంత ఖరీదైన వాచీలు ధరించడం నుంచి లగ్జరీ కార్లలో తిరగడం దాకా హార్దిక్ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటాడు. ఇటీవల భారత్ టీ20 వరల్డ్?కప్ నెగ్గిన సందర్భంలో మైదానంలో తన గర్ల్?ఫ్రెండ్ మహీకా శర్మతో హార్దిక్ చేసుకున్న సంబరాలు కాంట్రవర్సీ అయ్యాయి. మరో 5 రోజుల్లో లీగ్ ప్రారంభం ఉండగా, ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ విషయంలో మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాండ్య తనకు తానుగా కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని అన్నాడు. అలాగే ఇటీవల భారత్?కు వరల్డ్?కప్ సాధించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్?కు మేనేజ్?మెంట్ జట్టు పగ్గాలు అప్పగించాలని తన యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషిస్తూ పేర్కొన్నాడు.మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, పాండ్యాతో కలిసి ఈ విషయమై ఫ్రాంచైజీ మేనేజ్?మెంట్? చర్చించాలని అన్నాడు. 'ఈ ఏడాది సూర్య కెప్టెన్?గా ఉండాలి. అయితే ఇక్కడ హార్దిక్ మంచి నాయకుడే. కానీ విచిత్రమేంటంటే ప్రస్తుతం అతడి కెప్టెన్సీలోనే టీ20 వరల్డ్?కప్?లు గెలిచిన ఇద్దరు ఆడుతున్నారు. వాస్తవానికి సూర్య కెప్టెన్సీ ఇవ్వాలి. కానీ మేనేజ్?మెంట్ మాత్రం పాండ్యకే మొగ్గు చూపుతుందేమో' అని కృష్ణమాచారి శ్రీకాంత్ అన్నాడు. కాగా, ఐదుసార్లు ఛాంపియన్? అయిన ముంబయి ఇండియన్స్?కు ఆరో టైటిల్ అందించడమే తన లక్ష్యమని హార్దిక్ అన్నాడు. జట్టులో ఇప్పటికే ఘనమైన వారసత్వం ఉందని, ఆ లెగసీని ముందుకు తీసుకెళ్లడమే తన పని అని పేర్కొన్నాడు. టీమ్?లో అందరూ శక్తి వంచన లేకుండా ఆడేందుకు సిద్ధంగా ఉన్నారని, అత్యుత్తమ ఆటకు తమ జట్టు ప్రతిబింబంలా నిలవాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609